# ప్రజా తపన

prajathapana.com

*News that matters*



సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద

సంపుటి :01 సంచిక: 97 మంగళవారం 30 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

## నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ ఎఫ్-12 రాకెట్

### ప్రయోగం విజయవంతం...

### సంబరాలు జరుపుకున్న శాస్త్రవేత్తలు

**నెల్లూరు :**

శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్ఎల్వీ ఎఫ్-12 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. సోమవారం ఉదయం షార్ రాకెట్ ప్రయోగ కేంద్రంలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి సరిగ్గా 10:42 గంటలకు నిప్పులు చెరుగుతూ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆపై నిర్ణీత సమయంలో ఎన్‌వీఎస్ - 01 ఉపగ్రహాన్ని రాకెట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ ఉపగ్రహం దేశీయ నేవిగేషన్ సేవలు అందించనుంది. జీఎస్ఎల్వీ ఎఫ్ - 12 రాకెట్ పొడవు 51.7 మీటర్లు, బరువు 420 టన్నులు. రాకెట్ ప్రయోగం సక్సెస్ అవడంతో సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో శాస్త్రవేతల సంబరాలు చేసుకుంటున్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతంపై సహచర శాస్త్రవేత్తలను ఇస్రో చైర్మన్ డా.సోమనాథ్ అభినందించించారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ.. జీఎస్ఎల్వీ ఎఫ్-12 రాకెట్ ప్రయోగం విజయవంతమైందని తెలిపారు. ఇది ఇస్రో సభ్యుల కృషి వల్లే సాధ్యమైందన్నారు. ఎన్‌వీఎస్ - 01 ఉపగ్రహం నిర్దేశిత కక్ష్యలోకి చేరిందని చెప్పారు. రాకెట్ ప్రయోగంలో క్రయోజనిక్ స్టేజి చాలా కీలకమైందని... ఆ స్టేజ్ కూడా సవ్యంగా సాగిందని ఇస్రో చైర్మన్ డా.సోమనాథ్ పేర్కొన్నారు.



## ఏపీ ప్రయోజనాలే లక్ష్యం




**హోం మంత్రి అమిత్ షాతో సీఎం భేటీ**

**న్యూ ఢిల్లీ :**

తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు వెంటనే పరిష్కరించండి: సీఎం జగన్‌సీఎం మూడు రోజుల జగన్ ఢిల్లీ పర్యటన ముగిసింది. ఏపీ సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో ఏపీ ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో భేటీ అయ్యారు. తాజాగా ఆయన హోం మంత్రి అమిత్ షా తో సమావేశమై

02



## టర్కీ అధ్యక్షుడిగా ఎర్డోగాన్ మూడవసారి ఎన్నిక

**టర్కీ:**

టర్కీ దేశంలో తాజాగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎర్డోగాన్ మూడవసారి ఎన్నికయ్యారు. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ తిరిగి ఎన్నికల్లో గెలుపొందారు. టర్కీ దేశంలో అధిక ద్రవ్యోల్బణం,భారీ భూకంపం తర్వాత జరిగిన ఎన్నికల్లో మూడవ దశాబ్దానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారుఎర్డోగాన్ నాటో కూటమిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఎర్డోగాన్‌కు 52శాతం ఓట్లు వచ్చాయి. అతని ప్రత్యర్థి కెమల్ కిలిక్‌దరోగ్లుకి 48శాతం ఓట్లు వచ్చాయి. టర్కీ ఎలక్టోరల్ బోర్డ్ అధిపతి ఎర్డోగాన్ విజయాన్ని ధృవీకరించారు.
టర్కీకి చెందిన ఎర్డోగాన్ ఒపీనియన్ పోల్స్‌ను కాదని కీలకమైన అధ్యక్ష ఎన్నికల రేసులో ముందంజలో ఉన్నారు.మరో ఐదేళ్లపాటు అధ్యక్ష పదవిని తనకు అప్పగించినందుకు ఎర్డోగాన్ దేశానికి ధన్యవాదాలు తెలిపారు.ఫలితాలు వెలువడిన తర్వాత ఇస్తాంబుల్‌లోని తన ఇంటి వెలుపల ప్రచార

02

## రూ.2 వేల నోట్ల మార్పిడికి గుర్తింపు కార్డు అవసరం లేదు

**: ఢిల్లీ హైకోర్టు**


**కోర్టుల జోక్యం తగదు: ఆర్‌బీఐ**

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

రూ.2 వేల నోట్ల మార్పిడికి గుర్తింపు కార్డు అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. గుర్తింపు కార్డుల అవసరం లేకుండా రూ.2వేల నోట్లను మార్చుకోవడంపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. గుర్తింపుకార్డు, అప్లికేషన్‌లు లేకుండా ఒకేరోజు రూ.20 వేలు మార్చుకునేందుకు ఆర్‌బీఐ అనుమతించింది. గుర్తింపు కార్డు లేకపోతే నల్లధనం.. తెల్లధనం అవుతుందంటూ పిల్ దాఖలు చేశారు. ఢిల్లీ హైకోర్టు ఈ పిల్‌ను కొట్టివేసింది.రూ.2 వేల నోట్ల మార్పిడి మొదటి రోజైన మంగళవారమే గందరగోళంగా తయారైంది. నోట్లు మార్చడం కాకుండా బ్యాంకులు సొమ్ము డిపాజిట్ చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని కొందరు ఫిర్యాదు చేశారు. నోట్ల మార్పిడికి గుర్తింపు కార్డులు చూపనక్కర్లేదని ఆర్‌బీఐతోపాటు ఎస్‌బీఐ ఇదివరకే స్పష్టం చేసినా.. బ్యాంకులు గుర్తింపు కార్డులు అడుగుతున్నాయని ఆక్షేపించారు. రూ.2వేల నోటును చలామణీ నుంచి ఉపసంహరిస్తున్నామని, మంగళవారం నుంచి బ్యాంకుల్లో నోట్లను మార్చుకోవాలని ఆర్బీఐ

02



## కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ ప్రమాణం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ

02

## చైనాలో మరో కల్లోలం

**బీజింగ్:**

చైనాలో కరోనా మరోసారి విజృంభిస్తోంది. ఒమిక్రాన్ కొత్త వేరియంట్ ఎక్స్ బీబీ తో దేశంలో కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. జూన్ చివరి నాటికి వారానికి 6.5 కోట్ల కరోనా కేసులు నమోదయ్యే ప్రమాదముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.చైనాలో కరోనా వైరస్ మరోసారి విరుచుకుపడుతోంది. ఏప్రిల్ నుంచి దేశంలో కరోనా కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. దాంతో, కరోనాను నిరోధించే టీకాల నిల్వలను పెంచే దిశగా చైనా ముమ్మర చర్యలను ప్రారంభించింది. అలాగే, ఎక్స్ బీబీ వేరియంట్ ను ఎదుర్కోగల టీకా ను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించింది. ఒమిక్రాన్ ఎక్స్ బీబీ



02

## కోటిలింగాలకు కొత్త శోభ

**వెల్గటూర్**

కోటిలింగాల పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు ప్రభుత్వం ముందుకొచ్చింది. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దం నుండి క్రీస్తు శకం రెండవ శతాబ్దం వరకు శాతవాహనులు సుమారు 400 సంవత్సరాలు కోటిలింగాలను తొలి రాజధానిగా చేసుకొని పరిపాలించిన విషయం చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిఉంది. భారతదేశంలోని 30 బలిష్టమైన

02



# ఏపీ ప్రయోజనాలే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా విభజన చట్టం హామీల అమలుకోసం మరోసారి జగన్ పట్టుబట్టారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఇప్పటికీ పరిష్కారం కాని పలు అంశాలపై చర్చఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం అనంతరం రాత్రి 10 గంటల సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసంలో ఆయనతో జగన్ భేటీ అయ్యారు. 40నిమిషాల సేపు ఈ సుదీర్ఘ భేటీ జరిగింది. పోలవరం ప్రాజె క్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు వీలైనంత త్వరగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపేలా చూడాలని కోరారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలను వెంటనే పరిష్క రించాలని విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఏపీ భవన్ సహా షెడ్యూల్ 9, 10 ఆస్తుల విభజనపై కూడా చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిల అంశాన్నీ హోం మంత్రి దృష్టికి తెచ్చారు. ఏపీ విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని, వెంటనే ఈ బకాయిలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు రోజు కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనా వ్యయం నిధులు సహా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఎం కోరారు. సుమారు అరగంటపాటు సమావేశం కొనసాగగా.. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ సానుకూలంగా స్పందించారు.

## రూ.2 వేల నోట్ల మార్పిడికి గుర్తింపు కార్డు అవసరం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో తొలి రోజే బ్యాంకుల వద్ద జనం బారులు తీరారు. నోట్ల చెల్లవన్న ఆందోళన ఖాతాదారుల్లో ముఖ్యంగా వృద్ధుల్లో కనిపించింది. మండుటెండల్లోనూ క్యూలలో నిలబడ్డారు. మరోవైపు.. ఏటీఎంలు 2 వేల నోట్ల డిపాజిట్‌ను స్వీకరిస్తున్నా.. పెట్రోలు బంకులు చాలా చోట్ల తీసుకోవడం లేదు.

**కోర్టుల జోక్యం తగదు: ఆర్‌బీఐ**

ఐడీ కార్డులు చూపక్కర్లేదనడం ఏకపక్ష నిర్ణయమని.. ఇది అవినీతి నిరోధక చట్టాలకు వ్యతిరేకమని పేర్కొంటూ న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం చీఫ్ జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆర్‌బీఐ తరఫున సీనియర్ న్యాయవాది పరాగ్ పి.త్రిపాఠి వాదనలు వినిపించారు. ఇది నోట్ల రద్దు కాదని.. నోట్ల మార్పిడి మాత్రమేనని.. ఇది చట్టబద్ధమైన ప్రక్రియని పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో కోర్టుల జోక్యం తగదని తెలిపారు. తాను 2 వేల నోట్ల ఉపసంహరణను సవాల్ చేయడం లేదని ఉపాధ్యాయ్ పేర్కొన్నారు.

# టర్కీ అధ్యక్షుడిగా ఎర్డోగాన్

(మొదటిపేజీ తరువాయి)

బస్సులో మద్దతుదారులతో మాట్లాడారు. తాను 21 సంవత్సరాలుగా మీ నమ్మకానికి అర్హుడినని ఎర్డోగాన్ చెప్పారు.ఎర్డోగాన్ మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి టర్కీ అధికార పార్టీ జెండాలను ఊపుతూ, కారు హారన్లు మోగిస్తూ, ఆయన పేరును జపిస్తూ సంబరాలు చేసుకున్నారు.

## కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ

(మొదటిపేజీ తరువాయి)

మేరకు రాష్ట్రపతి భవన్ సోమవారం ప్రకటన విడుదల చేసింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా సురేశ్ ఎన్ పటేల్ పదవీకాలం గతేడాది డిసెంబర్‌లో ముగిసింది. ఆ తర్వాత ఆయన తాత్కాలిక సీవీసీగా పని చేస్తుండగా.. ప్రస్తుతం పూర్తిస్థాయి సీవీసీగా నియమించింది. ఇవాళ రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 10.30 గంటలకు ఆయన ప్రమాణం చేశారు. కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీవాస్తవ అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన 1988-బ్యాచ్ (రిటైర్డ్) ఐఏఎస్ అధికారి. గత ఏడాది జనవరి 31న కేబినెట్ సెక్రటేరియట్ కార్యదర్శి (కోఆర్డినేషన్)గా పదవీ విరమణ చేశారు. పదవీ కాలంలో ఆయన ఇండియన్ పోలీస్ సర్వీస్ సిబ్బంది-కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్రపాలిత ప్రాంతాల సాధారణ పరిపాలనకు సంబంధించిన వ్యవహారాల బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఈ పదవిలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్నారు.

# చైనాలో మరో కల్లోలం

(మొదటిపేజీ తరువాయి)

వేరియంట్ కారణంగా చైనాలో కోవిడ్ 19 కేసుల సంఖ్య భారీగా పెరుగుతున్నట్లు గుర్తించారు. ఏప్రిల్ లో ప్రారంభమైన ఈ కేసుల విజృంభణ మే లో వారానికి 4 కోట్ల మందికి సోకే ప్రమాదకర స్థాయికి చేరింది. జూన్ నెలాఖరు నాటికి వారానికి 6.5 కోట్లమందికి ఈ కోవిడ్ 19 సోకే ప్రమాదముందని చైనాలోని శ్వాసకోశ వ్యాధుల నిపుణుడు డాక్టర్ ఝాంగ్ నాన్షన్ గ్వాంగ్&రవు నగరంలో జరిగిన ఒక బయోటెక్ సదస్సులో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, దేశంలో అవసరమైన స్థాయిలో టీకాలను నిల్వ చేసుకునే దిశగా చైనా చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. మరోవైపు, చైనాలో కరోనా కేసుల సంఖ్యను ప్రతి వారం వెల్లడించడాన్ని కూడా చైనా 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' నిలిపేసింది. దాంతో, దేశంలో నమోదవుతున్న కేసుల సంఖ్య కచ్చితంగా తెలిసే అవకాశం లేకుండా పోయింది. గత సంవత్సరం చివర్లో చైనాలో ప్రతీరోజు సుమారు 3.7 కోట్ల మంది కొరోనా బారిన పడ్డారు. ఆ సమయంలో చైనాలోని ఆస్పత్రులు నిండిపోయాయని, మృతదేహాలతో శ్మశాన వాటికలు నిండిపోయాయని వార్తలు వచ్చాయి.

## రెండు ఘటనల్లో 23ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**బద్వేలు**

కడప జిల్లా మైదుకూరు, అన్నమయ్య జిల్లా తుమ్మలబైలు రెండు ప్రాంతాల్లో 23ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 16మందిని టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు పర్యవేక్షణలో రెండు టీమ్ లు శనివారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు మాట్లాడుతూ ఆర్ఐ చిరంజీవికి చెందిన ఆర్ఎస్ఐ నరేష్ బృందం కడప సబ్ కంట్రోల్ నుంచి సీఎల్ బావి బేస్ క్యాంపు చేరుకుని అగ్నిగుండాల మీదుగా తిప్పిరెడ్డిపల్లి చేరుకున్నారని తెలిపారు. అక్కడ నుంచి జోరగొట్లు ప్రాంతానికి ఉదయం 6గంటల సమయానికి చేరుకోగా కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టి 14మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 17ఎర్రచందనం దుంగలు, ఒక లగేజీ ఆటో, రెండు మోటారు సైకిళ్ళు, 13సెల్‌ఫోన్‌లు ఇనుపగొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు.

# కోటిలింగాలకు కొత్త శోభ

(మొదటిపేజీ తరువాయి)

కోటదుర్గాలలో ఒకటి కోటిలింగాలలో ఉందని మెగస్తనీస్ తాను రాసిన ఇండికా గ్రంథంలో పేర్కొనడం విశేషం. అలనాటి శాతవాహనులు నిర్మించిన కోట దుర్గంలో ఈశాన్యం వైపున గోదావరి తీర ప్రాంతంలో ఉన్న కోట బురుజుపై కోటేశ్వర స్వామి ఆలయం నిర్మించబడి ఉంది. దీనిని శాతవాహనులు నిర్మించారా వారి తదనంతరం ఎవరు నిర్మించారో చరిత్రకు అందని విషయం. ఇంత గొప్ప పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా ముందుకు రావడం సంతోషకరం. కాళేశ్వరం లింక్ టు ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ చేపట్టిన మెగా కంపెనీ వారిచే ఆలయ పునర్నిర్మాణ పనులు చేయించడానికి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మెగా కంపెనీ కోటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తిగా విస్తరించి రాజగోపురం, ప్రాకారం నిర్మించి త్రికూట ఆలయం మాదిరిగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి ఆలయ మాజీ చైర్మన్ మధుర నారాయణరావు కాంత్ రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నారు.

**ఆలయ ప్రాముఖ్యతపై చారిత్రక నేపథ్యం**

**పురాణ కథలు**

ఆనాడు శాతవాహనులు నిర్మించిన కోట దుర్గంలోని ఈశాన్య కోట బురుజు పై శివాలయాన్ని నిర్మించారు. కోటపై శివాలయాన్ని నిర్మించడం వలన ఇది కోట లింగముగా పిలిచేవారు. కాల గమనంలో కోటేశ్వర స్వామి ఆలయంగా మార్పు చెందినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. మరో పురాణ కథ వినికిడిలో ఉంది. పూర్వకాలంలో కోటిలింగాలకు ఆగ్నేయ దిశలో ఉన్న మునుల గుట్టపై ఉన్న గుహలో మునులు నివాసం ఉండేవారు. వారు నిత్యం గోదావరి చేరుకొని పుణ్యస్నానాలు చేసి అక్కడే తపస్సు చేసుకుని తిరిగి మునుల గుట్టకు వెళ్లేవారు. ఈ క్రమంలో తపస్సు కోసం వారికి దూరాభారం అవుతున్నందున గోదావరి తీరంలోనే ఒక ఆలయాన్ని నిర్మించాలని ఆలోచనకు వచ్చారు. దీంతో రాత్రికి రాత్రే అక్కడ కోటేశ్వర స్వామి ఆలయాన్ని మునులు నిర్మించారు.ఈ ఆలయంలో లింగాన్ని ప్రతిష్టించడానికి ఆంజనేయుడిని కాశీకి పురమాయించగా ఆంజనేయుడు లింగం తెచ్చేటప్పటికి తెల్లవారి పోతుందని భావించి మునులు కోటి ఇసుక రేణువులతో సైకత లింగాన్ని ఏర్పాటు చేసి గర్భగుడిలో ప్రతిష్టించారు. ఆంజనేయుడు తెచ్చిన లింగం కోపంతో బయట విసిరేయగా ఇప్పటికీ వరండాలోనే పూజలు అందుకుంటుంది. ఇప్పటికి కోటేశ్వర స్వామి ఆలయ గర్భగుడిలో సైకత లింగమే నిత్య పూజలు అందుకోవడం విశేషం.ఈ క్రమంలోనే ఈ ప్రదేశానికి కోటిలింగాలుగా పేరు వచ్చిందని పురాణ కథ ద్వారా తెలుస్తుంది. అప్పటి నుంచి కోటేశ్వర స్వామి భక్తులకు కోరిముక్కితే కొంగు బంగారమై నిలుస్తూ కోరికలను నెరవేరుస్తూ నిత్య పూజలు అందుకుంటున్నారు.

పవిత్ర గోదావరి తీరంలో ఉన్న ఈ ప్రాచీన శివాలయం అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలోనే ఉండటం విశేషం. తెలంగాణ ఏర్పాటు తర్వాత దశాబ్దానికైనా కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంపై ప్రభుత్వానికి గుర్తు రావడం గొప్ప విషయమని ఈ ప్రాంత వాసులు అభిప్రాయ పడుతున్నారు.రూ.3.5 కోట్లతో అభివృద్ధి పనులురూ.3.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఆలయ అధికారుల సహకారంతో మెగా కంపెనీ వారు శ్రీకారం చుట్టారు. కోటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తిగా విస్తరించడానికి ఆలయ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. కోటేశ్వర సిద్దేశ్వర స్వామి లింగములకు ఎలాంటి స్థానచలనం జరగకుండా మిగతా ఆలయాన్ని పూర్తిగా జీర్ణోద్ధరణ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు.త్రికూటాలయం మాదిరిగా కోటేశ్వర స్వామి ఆలయందేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి త్రికూటాలయం మాదిరిగా శ్రీ కోటేశ్వర స్వామి ఆలయాన్ని మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. కోటేశ్వర స్వామి గర్భగుడిలోని సైకత లింగము మధ్యలో కుడివైపున సిద్దేశ్వర స్వామి ఎడమ వైపున కాశీ లింగం ఉండే విధంగా ఆలయాన్ని పునర్నిర్మాణం చేయబోతు న్నారు. రూ.1.5కోటి తో ఆలయానికి ఐదంతస్తుల రాజగోపురం, రూ.1.5 కోట్లతో విస్తరణ పనులు, మండపం నిర్మాణం, రూ.1.5 కోట్లతో ఆలయం చుట్టూరా ప్రాకారం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఈవో కాంత రెడ్డి వెల్లడించారు.

**మరో వారం రోజుల్లో ఆలయ జీర్ణోద్ధరణ**

**పనులు మొదలు కానున్నాయి.**

పనులు జరుగుతున్న...ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించిన భక్తులకు శివపార్వతుల దర్శనం యధావిధిగా జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రధాన ఆలయంలోని కోటేశ్వర స్వామి లింగము, అమ్మవారు పార్వతీదేవి గణపతి కాశీ లింగములు ప్రశస్తిని వేద పండితుల ద్వారా ఆలయం పరిసరాలలో నిర్మించిన బాలఆలయంలోకి మారుస్తామని అర్చకులు తెలిపారు. బాలాలయంలో ఉత్సవ విగ్రహాల సమక్షంలో భక్తులకు దర్శనాలు. నిత్య పూజలు కైంకర్యాలు యథావిధిగా జరుగుతాయన్నారు. ఏడాదిలోగా సర్వదర్శనానికి సిద్ధం: కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయం త్రికూట ఆలయం మాదిరిగా రూపాంతరం చెంది అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకొని ఏడాదిలోగా భక్తులకు సర్వదర్శనానికి సిద్ధం కాబోతోంది. ఆలయ అధికారులు మెగా కంపెనీ అధికారులు సాయిల్ టెస్ట్ కోసం మట్టి నమూనాలను సేకరించి తీసుకెళ్లారు. ఏడాదిలోగా భక్తులు దర్శనానికి సిద్ధం చేస్తామని మెగా కంపెనీ అధికారి రవీందర్ తెలిపారు.

# బిజెపి మోడీ సర్కార్‌కి 9 ఏళ్లు...

**ప్రజా విశ్వాసం చూరగొన్న9 ఏళ్ల మోడీ పాలన...**

**ప్రజలకు మరింత చేరువైన బిజెపి....**

**సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ ఆలోచనతో మోడీ ప్రభుత్వ 9 ఏళ్ల ప్రయాణం...**

**రాష్ట్రంలో పెరిగిన బిజెపి గ్రాఫ్... ఓటింగ్ శాతం...**

**తెలంగాణలో బిజెపియే ప్రత్యామ్నాయం..!**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర వ్యాఖ్యలు.**

**కరీంనగర్**

2014 లో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల విజయవంతమైన పాలనను కొనసాగించిందని ,సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ ఆలోచనతో మోడీ ప్రభుత్వ 9 ఏళ్ల ప్రయాణం నేటి రోజుతో దిగ్విజయంగా పూర్తి చేసుకుందని , దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వ పనితీరుపై పూర్తి విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని,ప్రజల మనసులోనిచి మరింత చేరువైందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి జాతీయ నాయకత్వం ఈనెల 30 నుండి నెలరోజులపాటు మహా సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మోడీ ప్రభుత్వం ఇన్నేళ్లలో సాధించిన ప్రగతి ,అభివృద్ధి, విజయాలు, పథకాలు , వివిధ కార్యక్రమాల మధ్యకు తీసుకు వెళ్లే విధంగా కార్యాచరణ చేపట్టిందన్నారు. ముఖ్యంగా ప్రజల జీవితాల్లో, దేశంలో గుణాత్మక మార్పులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో కీలక , సంచలనాత్మక నిర్ణయాలను తీసుకుందన్నారు. 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, అయోధ్య రామ మందిరం , వన్ నేషన్ వన్ రేషన్, నోట్ల రద్దు , స్వచ్ఛభారత్ , డిజిటల్ లావాదేవీలు , మేకిన్ ఇండియా , విదేశాంగ విధానం , ఆత్మ నిర్భర్ భారత్ , ఉచిత కరోనా వ్యాక్సిన్ లాంటి ఎన్నో సాహసోపేత



నిర్ణయాలు మోడీ పాలనా తీరుకు అద్దం గా నిలుస్తాయన్నారు. నేడు భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మోడీ ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకువచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కరోనా వంటి విపత్కర పరిస్థితులను దీటుగా ఎదుర్కొని , దేశవ్యాప్తంగా ఉచిత వ్యాక్సిన్, 80 కోట్ల ప్రజలకు మూడేళ్లుగా ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయడం చారిత్రక విషయం అన్నారు. ఇలాంటి అనేక విషయాలతో 9 ఏళ్ల లో ప్రధాని మోడీ పాలన తీరుతో ప్రజలకు విశ్వాసం కలిగించి మరింత చేరువైందన్నారు. ప్రజా మనసులో ఉన్న మోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి విపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయన్నారు . ఉచిత హామీలతో ప్రజలను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకునే కార్యక్రమాలు చేపట్టిందని , అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకోవడానికి చేసిన ఎత్తుగడలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. దేశవ్యాప్తంగా లోగడ అనేక రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ బొక్క బోర్ల పడిందని , కేవలం కర్ణాటక గెలుపుతో ఏకంగా గ్రాఫ్ పెరిగిందని కాంగ్రెస్ సంబరపడిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తామే ప్రత్యామ్నాయం అని , కర్ణాటక ఫలితాలే ఇక్కడ పునరావృతం అవుతాయని కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ఊదరగొడితే వచ్చే ప్రయోజనం ఏమీ లేదని ఆయన విమర్శించారు. ప్రధానిమోడీ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో బలమైన శక్తిగా అవతరించిందన్నారు. తెలంగాణలో బిజెపి ఎక్కడంది అనే స్థాయి నుండి విపక్ష పార్టీలబిజెపి కోసమే ఆలోచన చేసే విధంగా పార్టీ ఎదిగిందన్నారు. తెలంగాణలో గణనీయంగా పెరిగిన ఓటింగ్ శాతమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. బిజెపిపై ప్రజలు పెంచుకున్న నమ్మకం, పెరిగిన ఓటింగ్ శాతం తోనే లోగడ జరిగిన దుబ్బాక, హుజురాబాద్, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారని , మరిన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ కు దీటైన పోటీ ఇచ్చి రెండవ స్థానంలో నిలిచిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ గా నేడు తెలంగాణలో అవతరించిందన్నారు. ఆయా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికే లేకుండా పోయిందని , ప్రజలు ఆదరించలేదని, దీంతో ఘోరమైన అపజయాలను మూటగట్టుకుందన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లడంతోనే ఆయా ఎన్నికల్లో ఆ పార్టీకి చెంప పెట్టి లాంటి తీర్పులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తమకు వద్దని లోగడ జరిగిన ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినా కూడా , నేడు కర్ణాటక ఎన్నిక ఫలితాలు ఇక్కడ పునరావృతం అవుతాయని కాంగ్రెస్ పార్టీ పగటి కలలు కనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని వేదికల ద్వారా విప్పుతమైన తప్పుడు ప్రచారాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజల దృష్టి మరల్చి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలను కోవడం అవివేకమన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు విషయంలో పగటి కలలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. తెలంగాణలో కెసిఆర్ బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని దీటుగా ఎదుర్కొని నిలిచేది కేవలం భారతీయ జనతా పార్టీ యే నని ,ప్రత్యామ్నాయ శక్తిగా రాష్ట్రంలో నిలిచేది కూడా బిజెపియే అని ఈ సందర్భంగా చెప్పారు.

# రాయుడు నెక్స్ట్ స్టెప్ ఏంటి అనేది

**గుంటూరు:**

టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశంలో క్యాష్ రిచ్ లీగ్ అయిన ఐపీఎల్ కు ఆదివారం రిటైర్మెంట్ ప్రకటించారు. గతంలో రిటైర్మెంట్ ప్రకటించి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం రాయుడుకు అలవాటే. దాంతో మరోసారి అలా చేసే ఛాన్స్ లేదని నో యూటర్న్ అని క్యాప్షన్ తో ట్వీట్ చేశాడు. దాంతో రాయుడు నెక్స్ట్ స్టెప్ ఏంటి అనేది ఆసక్తికరంగా మారింది. ఇటీవల జరిగిన పరిణామాలను గమనిస్తే అంబటి రాయుడు రాజకీయ అరంగేట్రం చేయడమే తరువాయి అనిపిస్తోంది. రాయుడు ఏం ప్రకటన చేస్తారన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. గతంలో క్రికెటర్లు అజారుద్దీన్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, గౌతమ్ గంభీర్.. రిటైర్మెంట్ తరువాత రాజకీయాల్లోకి వచ్చారు.క్రికెటర్ అంబటి రాయుడు రెండు వారాల కిందట తాడేపల్లిలో సీఎం జగన్ కలిశారు. గత కొంతకాలం నుంచి ఏపీ ప్రభుత్వాన్ని, సీఎం జగన్ పాలను ప్రశంసిస్తూ రాయుడు ట్వీట్లు చేశారు. ఈ క్రమంలో రాయుడు రాజకీయాల్లోకి రావాలని ప్రయత్నాలు మొదలుపెట్టారని ప్రచారం జరిగింది. తనకు ప్రజలకు సేవ చేయాలని ఉందని, పాలిటిక్స్ పై ఆసక్తిగా ఉన్నట్లు స్వయంగా క్రికెటర్ రాయుడు కూడా చెప్పడంతో ఆయన త్వరలోనే రాజకీయ రంగ ప్రవేశం చేస్తారని క్రికెట్ ఫ్యాన్స్ భావించారు. అంతా ఓకే అయితే వైసీపీలో చేరి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది.జాతీయ జట్టుకు గతంలోనే రిటైర్మెంట్ ప్రకటించిన అంబటి రాయుడు తాజాగా ఐపీఎల్ కు గుడ్ బై చెప్పేశాడు. మిగతా టోర్నమెంట్లలో ఆడేందుకు ఆసక్తి చూపకపోవచ్చు. రాయుడు వయసు 37 ఏళ్లు. గత రెండు సీజన్లుగా అతడి ఐపీఎల్ ఇన్నింగ్స్ గొప్పగా సాగడం లేదు. వచ్చేసారి ఫ్రాంచైజీ పక్కనపెట్టేలోగా తానే ఐపీఎల్ కు గుడ్ బై చెప్పాడు. ఇటీవల సీఎం జగన్ ను కలిసిన రాయుడు క్రికెట్ అకాడెమీ పెట్టాలనే ఆలోచనను తెలిపినట్లు కూడా ప్రచారం జరిగింది. అకాడెమీకి భూమి అడిగేందుకు జగన్ ను కలిశారన్న వాదన ఉండగా, రాజకీయాల్లోకి వచ్చేందుకు ఏపీ సీఎంను కలిశారని ప్రచారం జరిగింది. ఏ విషయంపై సీఎం జగన్ ను కలిశారన్న దానిపై పార్టీ వర్గాలుగానీ, సీఎంవో గానీ ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో ఐపీఎల్ కు రిటైర్మెంట్ నిర్ణయంతో నెక్స్ట్ పొలిటికల్ గ్రౌండ్ లో సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడతారంటూ రాయుడు ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.గుంటూరులో పుట్టిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి రావాలని చాన్నాళ్ల నుంచి ఆలోచిస్తున్నాడు. హైదరాబాద్‌లో క్రికెటర్ కెరీర్ స్టార్ట్ చేసినప్పటికీ తన స్వస్థలం గుంటూరు కావడంతో ఏపీలోనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏపీలో బలమైన కాపు వర్గానికి చెందిన రాయుడు తన సొంత జిల్లా అయిన గుంటూరు నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ వైసీపీ కాకపోతే వేరే పార్టీ నుంచి అయినా పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు.

# రెడ్డి శాంతికి కలిసి రాని కాలం

**శ్రీకాకుళం :**



డప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామాల బాట పట్టిన పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి నిరసనల సెగ తగులుతోంది. గిరిజన గ్రామాలకి వెళ్తున్న సమయంలో వరుసగా చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. బోయ, వాల్మీకిలను ఎస్.టి జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ గిరిజనులు ఎమ్మెల్యేను నిలదీస్తున్నారు. గిరిజనులకి అన్యాయం చేస్తున్నా రని, సమస్యలను పట్టించుకోవడం లేదంటూ ఎవరికి వారుగా మహిళలు, యువకులు నిరసనలను వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేను అంతా కలిసి నిలదీయడంతో ఆమె ఎటూ సమాధానం చెప్పలేక మౌనం వహిస్తున్నారు. ఇతరులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా గిరిజన యువత మాత్రం ఫైర్ అవుతున్నారు. మెళియాపుట్టి మండలంలోని వివిద గ్రామాలకు వెళ్ళినప్పుడు గిరిజనుల నుంచి ఊహించని చేదు అనుభవాలు ఎదుర్కొంటున్నారు. మెళియాపుట్టి మండలంలోని అర్చనపురం గ్రామం వద్ద తమ గ్రామానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి రావద్దంటూ ప్లకార్డులను స్థానికులు పెట్టారు. గో బ్యాక్ ఎమ్మెల్యే అంటూ ప్లకార్డులను ఏర్పాటు చేశారు. దారికి అడ్డంగా కర్రలు కట్టలు ఏర్పాటు చేశారు. బోయ, వాల్మీకిలను ఎస్.టి జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అక్కడ నుంచి వెనుతిరిగారు. అనంతరం జన్నిబంద గ్రామాన్ని సందర్శించగా పెద్ద ఎత్తున మహిళలు, యువకులు ఆమెను గ్రామంలోకి రావద్దని నిరసనలను తెలిపారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఈ సందర్భంలో ఓ యువకుడు సెల్ ఫోన్ లో అక్కడ జరుగుతున్న తతంగాన్ని చిత్రీకరిస్తుండగా ఎమ్మెల్యే గన్ మెన్ ఆ వ్యక్తి మొబైల్ ను లాక్కోవడంతో వారు మరింతగా రెచ్చిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.గిరిజన యువకులు ఆగ్రహం వ్యక్తం చేసినా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాత్రం మౌనం వహిస్తూ నిలుస్తున్నారు. ఆమె వ్యక్తిగత సహాయకులు ఇతరులు గిరిజనులను శాంతింప జేసే ప్రయత్నం చేసినా వారు కనీసం విన్పించుకోలేదు. చివరికి చేసేది లేక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అక్కడ నుంచి వెళ్ళిపోయారు. అలాగే శుక్రవారం సైతం మెళియాపుట్టి మండలంలోని సవరజీడి పాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొని గిరిజనులకి కరపత్రాలకి పంపిణీ చేయగా వాటిని వారంతా తగులబెట్టారు. జీడిపాలెం, సవరజీడి పాలెం గ్రామాల్లో పర్యటించి వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకి సంబందించి సీఎం జగన్ ఫోటోతో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఆమె గ్రామం నుంచి వెళ్ళిన వెంటనే వాటన్నింటినీ తగులబెట్టారు. బోయ, వాల్మీకులను ఎస్.టి జాబితాలో చేర్చేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపగా దానిని గిరిజనులు అంతా కూడా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసనలను తెలియజేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ కి సైతం వినతిపత్రాలను అందజేశారు. గిరిజనులకు నష్టం చేకూరే విధంగా వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తునే ఉన్నారు. ఈ క్రమంలో ఏజెన్సీ ప్రాంతంలోని ఎమ్మెల్యేలకి ఆ నిరసనలను తగులుతున్నాయి. వీటితో పాటు గిరిజనుల సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పాతపట్నం నియోజకవర్గంలో ఈ నిరసనలపై చర్చ జరుగుతుంది. పాతపట్నం నియోజకవర్గంలో ఇప్పటికే అధికార పార్టీలో గ్రూపుల గొల పెరిగింది. రెడ్డి శాంతి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న వర్గం ఆమె వ్యవహార శైలిని తప్పుపడుతూ అసంతృప్తిని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నారు. ఇప్పుడు గిరిజనులు కూడా నిరసనలను తెలియజేస్తుండడంతో ఈ నియోజకవర్గంలోని అధికార పార్టీ పరిస్థితి అయోమయంగా మారుతుంది. రానున్న రోజుల్లో రాజకీయంగా కూడా ఇబ్బందికర పరిణామాలు చోటు చేసుకోవచ్చని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

# రాజకీయాలకు కలెక్షన్ కింగ్ రిటైర్మెంటేనా

**తిరుపతి :**

సినీ ఇండస్ట్రీకి పాలిటిక్స్‌కు అవినాభావ సంబంధం ఉందన్నడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినీ రంగంలో ఓ వెలుగు వెలుగొందిన వారు అటు రాజకీయాల్లో సైతం తమదైన శైలిలో చక్రంతిప్పడమే అందుకు ఉదాహరణ. నందమూరి తారక రామారావు, ఎంజీఆర్, జయలలిత, ఆర్కే రోజా, నందమూరి బాలకృష్ణలే ఇందుకు నిదర్శనం. వీరితోపాటు దాసరి నారాయణరావు, కృష్ణంరాజు, కృష్ణ, జయసుధ, బాబూమోహన్, కోట శ్రీనివాసరావు, జీవిత రాజశేఖర్ దంపతులతోపాటు అనేకమంది నటీ, నటులు రాజకీయాల్లో రావడం తమ అదృష్టాన్ని పరీక్షించుకున్న సంగతి తెలిసిందే. కొంతమంది నటులు ఏదో ఒక పార్టీకి ప్రచారానికో, మద్దతుగానో నిలిచిన సంఘటనలు దేశవ్యాప్తంగా అనేకం ఉన్నాయి. ఇప్పటికీ సినీ గ్లామర్ పాలిటిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ఇకపోతే టాలీవుడ్‌లో విలక్షణ నటుడిగా పేర్గాంచిన మోహన్ బాబు సైతం అటు సినీ ఇండస్ట్రీతోపాటు ఇటు పాలిటిక్స్‌లోనూ కీలకంగా వ్యవహరించారు. టీడీపీ తరపున రాజకీయారంగేట్రం చేసిన మోహన్ బాబు రాజ్యసభ సభ్యుడిగా సైతం పనిచేసిన సంగతి తెలిసిందే. అనంతరం 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం సైతం నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం మోహన్ బాబు రాజకీయాల్లో సైలెంట్ అయిపోయారు. మోహన్ బాబు కావాలనే సైలెంట్ అయ్యారా? మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి రారా? వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి తమ మద్దతు ప్రకటిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అత్యంత సుపరిచితమైన వ్యక్తి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా సినీ ఇండస్ట్రీలో తన కెరీర్‌ను ప్రారంభించిన మోహన్ బాబు అనంతరం విలన్‌గా, కామెడీ విలన్, హీరో, నిర్మాతగా సక్సెస్ అయ్యారు. సినీ ఇండస్ట్రీలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు మోహన్ బాబు. సినీ ఇండస్ట్రీలో ఎన్టీఆర్, దాసరి నారాయణ రావు, రజనీకాంత్‌లతో సత్సంబంధాలు ఉన్నాయి. సినీ ఇండస్ట్రీలో రాణిస్తున్న తరుణంలో ఎన్టీఆర్ ఆహ్వానం మేరకు టీడీపీలో చేరారు. టీడీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనంతరం ఆయన రాజకీయాలకు దూరమైపోయారు. ఎన్టీఆర్ మరణం అనంతరం టీడీపీకి దూరంగా ఉంటూ వచ్చారు. అనంతరం సినీ ఇండస్ట్రీలో అడపాదడపా సినిమాలు చేసుకుంటూ నెట్టుకొస్తున్నారు. ఇలాంటి తరుణంలో విద్యాసంస్థలను సైతం నెలకొల్పారు. శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌ను స్థాపించారు. దీనిలో అంతర్జాతీయ పాఠశాల, డిగ్రీ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల, నర్సింగ్ కళాశాలలు ఉన్నాయి. ఇటీవలే మోహన్ బాబు యూనివర్సిటీ కూడా స్థాపించిన సంగతి తెలిసిందే. టీడీపీకి దూరంగా ఉన్నప్పటికీ ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో సత్సంబంధాలు కలిగే ఉన్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. కొడుకులతో కలిసి రోడ్డెక్కారు. ఈ ఘటనలో కేసులను సైతం ఎదుర్కొన్నారు. అదే సమయంలో తనయుడు మంచు విష్ణు దివంగత సీఎం వైఎస్ఆర్ సోదరుడి కుమార్తెను వివాహం చేసుకోవడంతో వైఎస్ కుటుంబానికి మంచు ఫ్యామిలీ దగ్గరైంది. ఈ నేపథ్యంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలో చేరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మోహన్ బాబు సైలెంట్ అయిపోయారు. 2019 ఎన్నికల అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మోహన్ బాబుకి సీఎం వైఎస్ జగన్ సముచిత స్థానం కల్పిస్తారని అంతా భావించారు. రాజ్యసభ లేదా ఎమ్మెల్సీగా అయినా ఛాన్స్ ఇస్తారని గుసగుసలు వినిపించాయి. లేని పక్షంలో టీటీడీ చైర్మన్ పదవి అయినా వరిస్తుందని అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. చివరకు శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌కు సంబంధించి ఫీజు బకాయిలు సైతం విడుదల కాలేదని తెలుస్తోంది. దీంతో ఆయన పూర్తిగా రాజకీయాలకు దూరమైపోయారు. అదేసమయంలో ప్రధాని నరేంద్ర మోడీని కుటుంబ సభ్యులతో కలవడం చర్చనీయాంశంగా మారింది. మోహన్ బాబు వైసీపీకి గుడ్ బై చెప్పి బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వినిపించాయి. అలాంటిదేమీ జరగలేదు.అయితే ప్రస్తుత రాజకీయాలపట్ల మోహన్ బాబు తీవ్ర అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. ‘నన్ను రాజకీయాలలో మోసం చేశారు..అయితే నన్ను వాళ్ళు మోసం చేశారు వీళ్ళు మోసం చేశారని నేను ఎప్పుడూ చెప్పను. ఇక అన్న ఎన్టీఆర్ నన్ను ఆ కాలంలోనే రాజకీయాలలోకి రమ్మన్నారు. అయితే నేను ముక్కుసూటితనంగా వ్యవహరించే తీరు రాజకీయాలకు పనికిరానని చెప్పాను. రాజకీయాలలో ప్రత్యర్థులకు పైఎత్తులు వేస్తూ ప్రత్యర్థులను చిత్తు చేయాలి అప్పుడే మనం రాజకీయాలలో ఉండగలం లేకపోతే రాజకీయ సన్యాసం తప్పనిసరి. ఇలాంటి ఎత్తులు నాకు వెయ్యరాదు. అందుకే నేను రాజకీయాలకు దూరంగా ఉన్నాను. అంతే తప్ప నన్ను ఎవరు రాజకీయాలలో వెనక్కి లాగలేదు’ అని మోహన్ బాబు తెలిపారు.వైఎస్ జగన్ కుటుంబంతో బంధుత్వం ఉన్న నేపథ్యంలో గత ఎన్నికల్లో ప్రచారం చేసినట్లు తెలిపారు. అయితే ఇక రాజకీయాలకు దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. మోహన్ బాబు వ్యాఖ్యలు చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇచ్చే అవకాశం లేదని తెలుస్తోంది.

# ఎక్కడా కనిపించని నల్లారి...

**తిరుపతి :**

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరి రెండు నెలలు కావస్తుంది. అయితే ఇప్పటి వరకూ రెండు రాష్ట్రాల్లో ఆయన యాక్టివిటీ పెద్దగా కనిపించడం లేదు. కాంగ్రెస్ మాదిరిగానే బీజేపీలోనూ కాలం గడిపేయడానికి నల్లారి నిర్ణయించుకున్నారా? లేక రెండు రాష్ట్రాల బీజేపీ నాయకత్వం ఆయనను ఉపయోగించుకోవడం లేదా? అన్న చర్చ పార్టీలో జరుగుతుంది. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తనను అన్ని రకాలుగా ఆదరించిన కాంగ్రెస్‌ను వదిలి కమలం గూటికి చేరారు. ఎప్పటి లాగానే ఆయన చేరిక ఢిల్లీలో హడావిడిగా సాగింది. అమిత్ షా వంటి నేతలను కలిసి శాలువాలను కప్పేసుకున్నారు. తాను రెండు రాష్ట్రాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని నల్లారి ఢిల్లీలో మీడియాతో చెప్పారు.కమలం కండువా కప్పుకున్న తర్వాత తొలిసారి బెజవాడ వచ్చి మళ్లీ మాజీ ముఖ్యమంత్రి హల్ చల్ చేశారు. తాను హైదరాబాద్‌లో పుట్టి పెరిగానని, అలాగే పుట్టిన ఊరు ఏపీలో ఉందని, తాను రెండు రాష్ట్రాల్లో పార్టీని ముందుకు తీసుకెళతానని చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ పరిపాలనపై తాను త్వరలోనే మీడియా సమావేశం పెడతానని కూడా చెప్పారు. కానీ నెలలు గడచిపోతున్నా ఇంత వరకూ ఆయన మీడియా సమావేశం పెట్టింది లేదు. పార్టీ కోసం పనిచేసింది లేదు. ఆయన హైదరాబాద్‌లోనే సేద తీరుతున్నారు. రెండు రాష్ట్రాల్లో ఎన్నికల వాతావరణం హీటెక్కినా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాత్రం ఆయన యాక్టివ్ కావడం లేదు. కాంగ్రెస్ లో చేరేటప్పుడు రాహుల్ సమక్షంలో చేరి హడావిడి చేసిన నల్లారి తర్వాత కామ్ అయిపోయారు. ఇప్పుడు అదే తరహా ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ఇక నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పుకోవడంతో పెద్దయెత్తున చేరికలుంటాయని అందరూ భావించారు. ఢిల్లీ పెద్దల వద్ద కూడా ఇదే విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మాజీ ముఖ్యమంత్రి కావడం, బలమన సామాజికవర్గం నేత కావడంతో హస్తినలోని ముఖ్యులు కూడా నల్లారి మాటను నమ్మారు. కానీ రెండు నెలలవుతున్నా ఆయన ఎవరినీ పార్టీలోకి తీసుకు వచ్చింది లేదు. చేసింది లేదు. తెలంగాణలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన నుంచి లబ్ది పొందిన వారు సయితం బీజేపీలో చేరడానికి సందేహిస్తున్నారు. ఆయన కొందరి నేతలతో ఫోన్‌లో మాట్లాడినా వారు సానుకూలంగా స్పందించలేదని తెలిసింది. ఏపీలో బీజేపీకి, కాంగ్రెస్‌కి భవిష్యత్ కనపడక పోవడంతో ఎవరూ కండువాలు కప్పుకునేందుకు ముందుకు రావడం లేదు. మాజీ మంత్రులు, మాజీ పార్లమెంటు సభ్యులు కొందరు వస్తారని ప్రచారం జరిగినా అది ప్రచారం గానే మిగిలిపోయింది. కొత్తగా పార్టీలో చేరి తన సత్తా చూపించాల్సిన తరుణంలో ఈ నేత మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తుంది. కర్ణాటక ఎన్నికల ప్రచారానికి కూడా నల్లారి దూరంగా ఉన్నారు. ఆయన సేవలను పార్టీ ఉపయోగించుకోక పోవడంతో ఢిల్లీ పెద్దలకు నల్లారి అసలు సత్తా అర్ధమయిందన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. పార్టీలో చేరి తానేంటో నిరూపిం చుకోవాల్సిన సమయాన్ని నల్లారి హైదరాబాద్‌లోనే ఉంటూ విశ్రాంతి తీసుకోవడం, నేతలకు దూరంగా ఉండటంతో అసలు ఆయన పార్టీలో ఉన్నారా? లేదా? అన్నది కూడా సందేహంగా ఉంది. కండువాను కప్పుకుని కామ్ గా ఉండటం ఎంత వరకూ సబబన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నిజంగా నల్లారి తనంతట తాను దూరంగా ఉన్నారా? నేతలు ఆయనను పక్కన పెట్టారా? అన్నది ఆయనే స్వయంగా చెప్పాల్సి ఉంది.

# డాక్టర్ వేధించాడని ఉరివేసుకొని నర్సు ఆత్మహత్య

**నిజామాబాద్ :**

నిజామాబాద్ నగరంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా చేస్తున్న గౌతమి అనే యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. డాక్టర్ వేధింపులే తన బిడ్డ ఆత్మహత్యకు కారణమని నర్సు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ వేధించడంతో తన కూతురు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట చౌరస్తాలో ఉన్న మనోరమ ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యులు బైఠాయించి నిరసనకు దిగారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని ముదక్ పల్లి గ్రామానికి చెందిన గౌతమి (21) నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సిస్టర్ గా పనిచేస్తున్నారు. అయితే అవసరం నిమిత్తం ఆస్పత్రిలో విధులు నిర్వహించే ఓ డాక్టర్ వద్ద తన ఇంటి అవసరాల కోసం రూ. 80 వేలు అప్పుగా తీసుకుంది నర్సు గౌతమి. ప్రతినెలా ఆమె జీతంలో రూ.5 వేలు కట్ చేసుకుని మిగతా వేతనం ఇస్తున్నాడని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. అప్పు త్వరగా తీర్చాలని డాక్టర్ తరచూ వేధించేవాడని గౌతమి తల్లి లక్ష్మి ఆరోపించింది. ఆసుపత్రి మేనేజ్ మెంట్, డాక్టర్లు సైతం తన కూతుర్ని వేధించేవారని చెప్పారు.అప్పు ఒకేసారి తీర్చలేనని తన కూతురు చెప్పినా వినిపించుకోకుండా.. తన కూతుర్ని మానసికంగా, శారీరకంగా వేధించేవాడని కుటుంబసభ్యులు వాపోయారు. ఆ డాక్టర్ వేధింపులు భరించలేకనే తన కూతురు గౌతమి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేసింది. తన కూతురు మృతికి ఆస్పత్రిలో విధులు నిర్వహించే డాక్టరే కారణమని.. గతంలో సైతం ఇలానే రెండు మూడుసార్లు ఆ డాక్టర్ వేధించాడని బాధితురాలి తల్లి చెప్పుకొచ్చింది .న్యాయం జరిగేంతవరకు తాము అక్కడ్నుంచి కదిలేది లేదంటూ నిరసనకు దిగారు. సంబంధిత డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆత్మహత్య చేసుకున్న నర్సు కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు. డ్యూటీకి వెళ్లొద్దని తాము చెప్పినా, వినిపించుకోకుండా హాస్పిటల్ కు వెళ్లిందని.. ఏం జరిగిందో కానీ ఇంటికి వచ్చిన కూతురు ఆత్మహత్య చేసుకుందని కన్నీటి పర్యంతమయ్యారుఆత్మహత్య చేసుకోవడానికి ముందు హాస్పిటల్ కు ఫోన్ చేసి డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి సూసైడ్ చేసుకుంటున్నట్లు సమాచారం అందించింది. దీంతో ఆందోళనకు గురైన ఆ హాస్పిటల్ డాక్టర్.. నర్సు గౌతమి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి వారి కూతురు ఆత్మహత్య చేసుకుంటుందని చెప్పాడు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. గదిలో ఉరేసుకుని గౌతమి ఆత్మహత్య చేసుకుంది. కోరిక తీర్చాలని డాక్టర్ వేధించాడని, డబ్బులు ఇవ్వకుంటే ఇంటికి మనుషుల్ని పంపిస్తానని సైతం హెచ్చరించడంతో ఆందోళకు గురైన తమ కూతురు ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది యువతి తల్లి

# రోగుల బతుకులు చీకట్లో

**జనరేటర్ ఉండి కూడా నిర్లక్ష్యంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి**

**కరెంట్ లేక అవస్థలు పడుతున్న రోగులు**

**పార్వతీపురం మన్యం**

రోగుల బతుకులు చీకటిలోకి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎలాంటి దౌర్భాగ్య స్థితిలో ఉందో చూడండి.. సాలూరు నియోజకవర్గం లో పాచిపెంట,మక్కువ, సాలూరు, కు సాలూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి దిక్కు.. అలాంటి ప్రభుత్వాసుపత్రికి చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాలు అలాగే స్థానిక ప్రజలకు రోగం వస్తే అందుబాటులో ఉన్న ఆసుపత్రి ఇది. అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు సక్రంగా ఉంటాయని గిరిజన గ్రామ ప్రజలు, అలాగే స్థానిక ప్రజలు కూడా అనుకుంటున్నారు. అయితే ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి, గాలి కారణంగా విద్యుత్ ఆగింది. మూడు మండలాలకి కలిపి ఇదే హాస్పిటల్ దిక్కైతే? ఈ హాస్పిటల్ లో ప్రత్యేకత ఏమిటంటే కరెంటు పోతే జనరేటర్ ఉండి కూడా ప్రయోజనం లేకుండా పోయింది అని ఆ హాస్పిటల్లో చేరిన రోగులు ఈ విధంగా మాట్లాడుకుంటున్నారు అనే బోగట్ట. పైగా ఈ మధ్య కాలంలోనే కొత్త జనరేటర్ వచ్చింది. ప్రస్తుతం ఉన్న డ్యూటీ డాక్టర్ కి అడిగితే నేను మరొక అధికారికి కనుక్కొని చెప్తాను అని అన్నారు. అయితే డ్యూటీ డాక్టర్ కూడా అక్కడ లేరు. ఈ సంఘటన పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని అక్కడ స్థానికులు రోగులు డిమాండ్ చేస్తున్నారు.

## మూడు మీటింగ్ లు... ఆరు మాటలు

**నెల్లూరు :**

ఓ వైపు ఎండలు.. మరో వైపు రాజకీయాలు.. ఏపీలో పరిస్థితులు చాలా హాట్ హాట్ సాగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయ భేరీ మోగించాలని టీడీపీ, మరోసారి అధికారం చెజిక్కించుకోవాలని వైసీపీ ఎదురుచూస్తున్నాయి. అధికారంలో ఉన్న వైసీపీ ఎలాగైనా మళ్లీ అధికారం చేపట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. అటు ప్రతిపక్షంలో ఉన్న తెలుగు దేశం పార్టీ.. అధికారంలో ఉన్న వైసీపీ చేస్తున్న అన్యాయాలను వెలికితీస్తూ, ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తూ తనదైన శైలిలో ముందుకెళ్తోంది. దీంతో ఎన్నికలకు ఏడాది సమయం మిగిలి ఉండగానే రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. నాయకులు కూడా ప్రజల దగ్గరికి వెళ్లి అనేక హామీలు ఇచ్చి వస్తున్నారు. కొందరు నాయకులైతే మూడు మీటింగులు, ఆరు మాటలు అన్న విధంగా నాయకులు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎత్తులకుపై ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్న వేళ.. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తన పార్టీకి సంబంధించి ఆయా నియోజకవర్గాల నుంచి అభ్యర్థులను ఫిక్స్ చేస్తూ వస్తున్నారు. టీడీపీని కోలుకోనివ్వకుండా దెబ్బ తీసేలా పార్టీ అధినాయకత్వం తన అభ్యర్థులకు సూచనలు చేస్తోందని సమాచారం. అభ్యర్థుల ఎంపికపై కూడా ఆచూ తూచి వ్యవహరిస్తున్నారని, పక్కాగా గెలుస్తామని నమ్మకం ఇచ్చిన వారికే ఈ సారి సీట్లు వస్తాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. తాజాగా ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజకవర్గంపై వైసీపీ కన్నేసింది. టెక్కలి అసెంబ్లీ సీటు నుంచి దువ్వాడ శ్రీనివాస్ భార్య దువ్వాడ వాణి పోటీ చేస్తారని ప్రకటించింది. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే.. వైసీపీ సీనియర్ నాయకుడు, గతంలో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన దువ్వాడ శ్రీనివాస్ టెక్కలి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని భావించారు. తాజా వైసీపీ నిర్ణయంతో ఆయన ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. దువ్వాడ శ్రీనివాస్ చాలా సీనియర్ నేత. అతనికి మాస్ ఫాలోయింగ్ తప్ప పర్సనల్‌గా ఓటింగ్ లేదని ముందుగానే గ్రహించిన వైసీపీ ఓ అంచనాకు వచ్చింది. చాలా తెలివిగా ఆయన భార్యకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి బరిలోకి దించేందుకు సిద్ధమైంది. దీంతో వైసీపీ అధినేత.. తన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల విషయంలో ఏ స్థాయిలో గ్రౌండ్ వర్క్ చేస్తున్నారో అర్థమవుతోంది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా త్రిపురాంతకం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ కు చెందిన నలుగురు మృతి చెందారు.. అనంతపురం నుంచి విజయవాడ వెళుతున్న కారు ఎదురు గా వస్తున్న ఆర్టీసి బస్సును అదుపుతప్పి ఢీకొట్టింది.. ఘటనలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మధ్య లో మరొకరు మృతి చెందాడు...మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.. మృతులు విజయవాడకు చెందిన పెళ్లిళ్లకు డెకారేట్ చేసేవారిగా పోలీసులు గుర్తించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. ఆర్టీసి బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

## ఒంగోలు లో ఫ్లెక్సీల వార్

**ఒంగోలు**



ప్రకాశం జిల్లా ఒంగోలులో ఫ్లెక్సీల వార్ మొదలయ్యింది. స్థానికం గా పలు చోట్ల పేదలకీ, పెత్తందారులకీ మధ్య యుద్ధం పేరిట ఆదివారం అర్ధరాత్రి వైసీపీ ఫ్లెక్సీలు ఎర్పాటు చేశారు. అందులో పవన్ కల్యాణ్ను పల్లకీ మోస్తున్నట్టు గా చూపారు. సమాజంలో అశాంతినీ కలిగించే విధంగా వైసీపీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిందని జనసేన ఆందోళన వ్యక్తం చేసింది. వైసీపీ ఎర్పాటు చేసిన ఫ్లెక్సీలకి ధీటుగా జనసేన పార్టీ వైసిపి వ్యతిరేకంగా ఒంగోలులో ఫ్లెక్సీ ల లో "రాక్షస పాలనకి అంతం- ప్రజా పాలనకి ఆరంభం" అంటూ జనసేన ఫ్లెక్సీలు ఏర్పాటుచేసింది. జనసేన పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో జగన్ ఒక చేతిలో గొడ్డలి ..మరో చేతిలో వైయస్ వివేకానంద రెడ్డి తల. ఉన్నాయి. దుష్ట శక్తులపై విల్లు ఎక్కుపెట్టినట్లు పవన్ కళ్యాణ్ ఫొటో ఉంది..దీనితో ఒంగోలు లో వైసీపీ జనసేన ల మధ్య ఫ్లెక్సీల వార్ ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంటాయో చూడాలి.

## ఫ్లెక్సీలపై జనసేన అందోళన

**ఒంగోలు**

పవన్ కళ్యాణ్ పై వేసిన ఫ్లెక్సీ లను తొలగించాలని ప్రకాశం జిల్లా జనసేన నాయకులు డిమాండ్ చేశారు... వైసిపి జనసేన ల మధ్య ఫ్లెక్సీ ల యుద్ధం మొదలు అయింది.. ఒంగోలులోని పలు సెంటర్లలో పవన్ కళ్యాణ్ ను దూషిస్తున్నట్లుగా వైసిపి వారు ఫ్లెక్సీలు ను ఏర్పాటుచేశారు. దీంతో జనసేన కూడా పోటాపోటీగా జగన్ పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పేదలకి పెత్తందార్లకి మధ్య యుద్ధం పేరిట జగన్ ను పొగుడ్తూ అందులో పవన్ పెత్తందార్ల పల్లకీ మోస్తున్నట్లుగా జనసేనానిని అవమానిస్తూ వైసిపి వారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా... దీనికి ధీటుగా రాక్షసపాలనకి అంతం , ప్రజాపాలనికి ఆరంభం అంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో జగన్ ఒక చేతిలో గొడ్డలి మరో చేతిలో వైయస్ వివేకనందరెడ్డి తలతో పాటు దుష్ట శక్తులపై పవన్ విల్లు ఎక్కుపెట్టినట్లు గా గల ఫ్లెక్సీలను జనసేన ఏర్పాటు చేసింది. ఒక వైపువైసిపి పార్టీ వాళ్ళు వేసిన ఫ్లెక్సీలను జనసైనికులు చించిపడవేయగా... మరోవైపు జగన్ కు వ్యతిరేకంగా వెలిసిన ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. పవన్ ను కించపరిచేలా వెలిసిన ఫ్లెక్సీలను సైతం తొలగించాలంటూ జనసైనికులు నగరంలోని కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. అటు వైసిపి, ఇటు జనసేన ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు కలెక్టరేట్ వద్ద మోహరించడంతో పోలీసులు రంగంలోకి దిగి వారిని అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇరు పార్టీల వారు ఒకరిపై ఒకరు వ్యతిరేక నినాదాలు చేసుకుంటుండంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

## గుర్తు తెలియని డ్రోన్ లభ్యం

**నల్గొండ**



నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామం సమీపంలో విమానం ఆకారంలో ఉన్న డ్రోన్ పొలాల్లో లభ్యం అయింది. అడవిలో గొర్రెల కాపరికి ఏరోప్లేన్ ఆకారంలో ఉన్న డ్రోన్ కనబడింది. దాంతో ఆ గొర్రెల కాపారి డయల్ 100కి కాల్ చేసి విషయం చప్పాడు. పోలీసులు అక్కడి చేరుకుని డ్రోన్ ను శాలిగౌరారం పోలీస్ స్టేషన్ కి తరలించారు. అది ఎక్కడి నుంచి వచ్చింది ఎవరు దీన్ని ఆపరేట్ చేశారు అన్న విషయాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## మనోవ్యధతో మహిళ మృతి

**ఆదిలాబాద్**

ఆదిలాబాద్ రూరల్ మండలం రామాయి రాంపూర్ కు చెందిన కొట్నక్ జంగు బాయి మనస్తాపంతో మృతి చెందింది. .రేణుకా సిమెంట్స్ ఫ్యాక్టరీ కోసం తమ భూముల్ని తీసుకున్న యాజమాన్యం కుమారుడు చిత్రుకి ఉద్యోగం ఇవ్వకపోవడంతోజంగుబాయి మనోవ్యదకు గురైంది. మూడు నెలల పాటు తాత్కాలికంగా పనిచేయించుకొని ఆ తరువాత పనిలో నుండి తొలగిం చారని కుటుంబీకుల ఆరోపణ. గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఉద్యమంలో ఆమె కోడళ్ళను అరెస్ట్ చేయడంతో తీవ్ర మనస్తాపం చెందింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అరకు కాఫీకి ఇంటర్నేషనల్ బ్రాండ్

**విజయనగరం:**

అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్ ఉన్న అరకు వ్యాలీ కాఫీకి ఆర్గానిక్ బ్రాండ్ మరింత క్రేజ్ తేనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పండించే అరకు వ్యాలీ కాఫీ, మిరియాలకు సేంద్రియ ధ్రువపత్రం (ఆర్గానిక్ సర్టిఫికేషన్) లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలోని వ్యవసాయ, ఆహారోత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో ఏపీ గిరిజన సహకార సంస్థ నాలుగేళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది. దీనివల్ల గిరిజన రైతులు పండించిన కాఫీ, మిరియాలకు అంతర్జాతీయ మార్కెట్లో మరింత మంచి ధరలు దక్కనున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి డివిజన్ పరిధిలోని గొందిపాకలు, లంబసింగి, కప్పాలు క్లస్టర్లలో 1,300 మంది గిరిజన రైతులు 2184.76 ఎకరాల్లో పండిస్తున్న కాఫీ, మిరియాలకు సేంద్రియ ధ్రువపత్రం సాధించడం కోసం నాలుగేళ్లుగా కృషి జరిగింది. తొలుత గొందిపాకలు గ్రామానికి చెందిన రైతులు సేంద్రియ సాగులో ముందున్నారు. గ్రామంలోని రైతులంతా కలసి గిరిజన గ్రామ స్వరాజ్య సంఘంగా ఏర్పడి సేంద్రియ సాగుకు శ్రీకారం చుట్టారు.ఎరువులు వేయకుండా సేంద్రియ పద్ధతుల్లోనే కాఫీ, అంతర పంటగా మిరియాలను పండిస్తున్నారు. గొందిపాకలుతో పాటు లంబసింగి, కప్పలు గ్రామాల్లో రైతులతోనూ సమావేశాలు నిర్వహించిన జీసీసీ సేంద్రియ సాగును ప్రోత్సహించింది. దీంతో మూడేళ్లుగా క్రమం తప్పకుండా స్కోప్ సర్టిఫికెట్ వచ్చేలా జీసీసీ కృషి చేసింది. మూడేళ్లపాటు దీనిపై సునిశిత అధ్యయనం పూర్తికావడంతో నాల్గో ఏడాది సేంద్రియ సాగు ధ్రువపత్రం జారీకి అపెడా ఆమోదం తెలిపింది. దీంతో తొలి విడతలో చింతపల్లి మండలంలోని 2,184.76 ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్న దాదాపు 1,300 మంది గిరిజన రైతులకు సేంద్రియ ధ్రువపత్రాలు అందించనున్నారు.ఇదే తరహాలో జీకే వీధి, పెదవలస, యెర్రచెరువులు క్లస్టర్లలో మరో 1,300 మంది రైతులు సుమారు 3,393.78 ఎకరాల్లో పండిస్తున్న కాఫీ, మిరియాలు పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి వాటికీ సేంద్రియ ధ్రువపత్రాల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. కాగా, ఒక పంటకు సేంద్రియ ధ్రువపత్రం సాధించడం అంత తేలిక కాదు. ఇందుకు పెద్ద కసరత్తే ఉంటుంది. థర్డ్ పార్టీ వెరిఫికేషన్, ప్రతి విషయం ఆన్‌లైన్ వెరిఫికేషన్, ఆన్‌లైన్ అప్డేషన్, ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రం జియో ట్యాగింగ్, వాటన్నింటినీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం వంటివి ఏ మాత్రం ఏమరుపాటు లేకుండా నిర్వహించాలి. వీటన్నిటినీ జీసీసీ అధికారులు సకాలంలో విజయవంతంగా పూర్తిచేశారు. వైఎస్ జగన్ ఆదేశాలతో జీసీసీ సమర్థంగా సేవలం దిస్తోంది. ఇప్పటికే సేంద్రియ బ్రాండింగ్‌తో నాణ్యమైన పసుపు, తేనెను టీటీడీకీ సరఫరాచేస్తున్నా. తాజాగా నాలుగేళ్ల కృషి ఫలించడంతో కాఫీ, మిరియాల సాగుకు సేంద్రియ సాగు ధ్రువపత్రం దక్కడం జీసీసీ చరిత్రలో మరో మైలురాయి. ఇది సాధించినందుకు గర్వంగా ఉందని గిరిజన సహకార సంస్థ, చైర్పర్సన్ శోభ స్వాతిరాణి అంటున్నారు.

## టైగర్ రిజర్వ్ లో ఉప్పుగడ్డలు

**అదిలాబాద్ :**

వేసవి మండిపోతుండటంతో జంతువుల ఆరోగ్య పరిరక్షణపై అటవీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. మనుషుల్లాగే వన్యప్రాణులు కూడా శరీరంలో ఖనిజాల (మినరల్స్) శాతం తగ్గిపోతే అనారోగ్యం బారిన పడతాయి. రోజువారీ ఆహారంలో భాగంగా ఖనిజాలు.. కూడా సరిగా అంది తేనే జీవ క్రియలు సజావు గా సాగుతాయి. అయితే అడవుల్లో బతికే జంతువులు సహజ సిద్ధంగా తినే మేత ద్వారా ఉప్పు (సోడియం)ను తీసుకుంటాయి. బండలు, కర్రల్ని, నీటి మడుగుల వద్ద మట్టిని నాకుతూ శరీర సమతాస్థితిని కాపాడు కుంటాయి. అయితే గతంలో కంటే ప్రస్తుతం సహజసిద్ధ ఉప్పు లభ్యత తగ్గిపోయింది. మరోవైపు వేసవిలో డీహైడ్రేషన్ కారణంగా మరింత ఎక్కువగా మినరల్స్ అవసరం అవుతాయి. ఈ నేపథ్యంలో తగినంత ఉప్పు అందకపోతే వన్యప్రాణులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో చనిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. దీని ని దృష్టిలో ఉంచుకుని వాటి ఆవాసాల్లోనే నీటి కుంటల వద్ద అధికారులు ఉప్పు గడ్డలు ఏర్పాటు చేస్తున్నారు. గత రెండేళ్లుగా కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలో ఈ పద్ధతిలో జంతువుల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. సహజమైన ఉప్పు, చెరువు మట్టి రెండింటినీ కలిపి (70 శాతం ఉప్పు, 30 శాతం చెరువు పూడిక మట్టి) కుప్పలా తయారు చేస్తారు. ఒక అడుగు లేదా అడున్నర ఎత్తులో నీటి కుంటలకు సమీపంలో జంతువులకు కనిపించేలా ఉంచుతారు. దాహం తీర్చుకోవడానికి వచ్చే జంతువులు కాళ్లు, కొమ్ములతో కుప్పల్ని గీరుతూ, మట్టిలో ఉన్న ఉప్పును నాలుకతో చప్పరిస్తుంటాయి. ఒక దాన్ని చూసి మరొకటి అలా నాకుతూ ఉంటాయి. ఒక్కోసారి గుంపులుగా కూడా వస్తుంటాయి. అలా పదే పదే నాకడం వల్ల వాటికి అవసరమైనంత ఉప్పు లభిస్తుంది.ఇప్పటికీ గ్రామాల్లో పశువులు, మేకలు, గొర్రెలకు ప్రత్యేకంగా ఉప్పును నాకిస్తుంటారు. ఈ విధానాన్నే అధికారులు అడవిలో ఉపయోగిస్తున్నారు. మొదట మార్కెట్‌లో దొరికే రెడీమేడ్ ఉప్పు గడ్డలను వాడేవారు. అయితే వాటి గడువు తేదీ, ప్రాసెస్ కారణంగా జంతువులకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని అటవీ సిబ్బందే సాధారణ ఉప్పును మట్టితో కలిపి జంతువులకు అందుబాటులో ఉంచుతున్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**కోరుట్ల**

కోరుట్ల పట్టణ,ఏకీన్ పూర్ శివారు సర్వేనెంబర్లు 1145,443,444,445 ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులైన నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐరాష్ట్ర నేతలు చెన్న విశ్వనాథం, విన్న సురేష్, సుతారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని కోరుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నేతలు మాట్లాడుతూ, పట్టణ పరిధి శివారులోని



సర్వే నెంబర్లు 1145 అల్లమయ్య గుట్ట పై గతంలో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ,ఇండ్లు కూడా కట్టించి ఇచ్చారని ,ఆ సర్వే నంబర్ లో ఇంకా కూడా ఖాళీ స్థలం మిగిలి ఉన్నదని, నిరుప్రయోగంగా పడి ఉన్న అట్టి భూమిలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని,అలాగే ఏకీన్ పూర్ సర్వే నెంబర్లు 443,444,445 గుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉన్నదని, కొంత భూమిని ప్రభుత్వం నర్సరీ,తోపాటు పురపాలక సంఘానికి కేటాయించారని దాని పక్కన గల భూమి వ్యవసాయానికి యోగ్యంగా లేదని, అది మొత్తం గుట్ట బోరు ప్రాంతం పై ఖాళీ స్థలం ఉన్నదని, ఆ సర్వే నంబర్లు సర్వే చేయించి ఇండ్లు లేని పేదలకు గురించి భూమిని పంచి వారికి న్యాయం చేయాలని సిపిఐ పక్షణ విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు చెన్న విశ్వనాథం, విన్న సురేష్, సుతారి రాములు, ఎన్నంరాధ, ఎండి ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద వీవోఏల ధర్నా

**మాడుగులపల్లి**



మాడుగులపల్లి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద విఓఏ ల ధర్నా నిర్వహించగా..ఇందులో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. గత 43 రోజులుగా వివోఏలు.. గౌరవ వేతనం వద్దు కనీస వేతనం కావాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఐడి కార్డులు ఇవ్వాలని సమ్మె చేస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఆ రోజు రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించ తలపెట్టిన.ఈ కార్యక్రమానికి.. మిర్యాలగూడ డివిజన్, వేములపల్లి, మాడుగులపల్లి, దామరచర్ల, వివోఏలు బస్సులో బయలుదేరారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు వారిని మాడుగుల పల్లి టోల్ ప్లాజా వద్ద అడ్డుకున్నారు. దీంతో వీవోఏలు టోల్ ప్లజా వద్ద దర్నాకు దిగారు. దీని కారణంగా.. టోల్ ప్లాజాకు ఇరువైపుల పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీను, కప్పల లక్ష్మమ్మ, చంద్రకళ, పుష్ప, ఇందిర, సంతోష, నాగమణి, దానియేలు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు చుట్టూ రోడ్డు ప్రమాదాలు

**ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఆదివారం, సోమవారం పలు చోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. గుడికల్ రోడ్డులో రెండు బైక్ లు ఢీ కొన్న ఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. కర్నూలు రోడ్డులో ట్రాలీ ఆటో ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. ముగతి దగ్గర ఆటో బోల్తా పడింది. ముగతి దగ్గర జరిగిన ప్రమాదం లో ఆంద్రయ్య అనే యువకుడు మృతి చెందాడు. మరో యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి. పట్టణంలోని మెడికేర్ ఆస్పత్రి దగ్గర డివైడర్ ఢీ కొని కారు బోల్తా పడింది. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కర్నూలు రోడ్డు ఆటో, ఎద్దు బండి ఘటనలో ఎద్దు తో పాటు ఇద్దరికి గాయాలు అయ్యాయి. ఆటో రెండు ముక్కలైంది. పశువు కొనఊపిరితో ఉంది. ఆవు యజమాని రోడ్డు పై అడ్డంగా ద్విచక్ర వాహనాలు ఆపి రాకపోకలు అడ్డుకున్నాడు.

## వాసవి మాత దేవాలయ వార్షికోత్సవం

**మెట్ పల్లి**

పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో సోమవారం ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత 44వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా పురోహితులు భాస్కర శర్మ, బాలకృష్ణ శర్మ లు పుణ్యావచనం, బ్రహ్మాది మండల స్థాపన, అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం, పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోట సుమన్, కోట కిరణ్, బాశెట్టి హరీష్, మంచాల శ్రీమాన్,ముక్క మృతుజాయ్, బండారి మారుతి, చీలమంతుల శివ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకోసం రైతుల ధర్నా

**సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామ రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రైతుల సమస్యల గురించి జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డికి ఫోన్ ద్వారా వివరించారు. ఇక్కడి ప్రజలు అత్యధికంగా వరి సాగు చేస్తారని, రైతులు వడ్లు కోసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయలేదన్నారు. ఇక్కడి రైతులు పండించిన ధాన్యాన్ని గోదాంకు తరలించకుండా వేరే జిల్లాల రైతులు పండించిన ధాన్యాన్ని గోదాంలో ఎందుకు నింపుతున్నారని కలెక్టర్ ను ప్రశ్నించారు. పైగా తూకంలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

ఏది ఏమైనాప్పటికీ వారం రోజుల్లో రైతుల పండించిన వరిదానాన్ని కొనుగోలు చేసి లారీల ద్వారా గోదాములకు తరలించాలన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ వారంలో రోజుల్లో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నాను విరమింపజేశారు.

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భారీ బైక్ ర్యాలీ

**విశాఖపట్నం**

టిడిపి అధినేత చంద్రబా బు చేసిన వ్యాఖ్య లపై వైసీపీ నిరసన గళాన్ని వినిపిస్తోంది.ప్రభుత్వం అం దిస్తున్న స్థలాలపై చంద్రబాబు కామెంట్స్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భారీ బైక్ ర్యాలీని చేప ట్టారు. జగనన్న అందరికీ ఇల్లు పథకం ద్వారా 31లక్షల మంది లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేపట్టిందని,ఒక్క రాజధాని ప్రాంతంలోనే 10 లక్షలకు పైగా విలువ చేసే 51వేల మందికి స్థలా లను అందించారని చెప్పారు.పేద ల ఇళ్ల స్థలాలను సమాధులకు సరిపోతా యంటూ చంద్రబాబు చెప్పడం సరికా దని,పేదలను అవమానిం చిన కార ణంగా బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పా లని.. లేదంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

# జోడో యాత్రతో పెరిగిన రాహుల్ పాపులారిటీ

**న్యూఢిల్లీ :**

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పాపులారిటీ పెరిగిందని, ముఖ్యంగా భారత్ జోడో యాత్ర తరువాత దేశ ప్రజల్లో రాహుల్ గాంధీ పట్ల సానుకూలత ఎక్కువగా వ్యక్తమవుతోందని తేలింది.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పాపులారిటీ పెరిగిందని, ముఖ్యంగా భారత్ జోడో యాత్ర తరువాత దేశ ప్రజల్లో రాహుల్ గాంధీ పట్ల సానుకూలత ఎక్కువగా వ్యక్తమవుతోందని తేలింది. అయితే, ఇప్పటికీ దేశ ప్రజల్లో మోదీ పట్ల అభిమానం తగ్గలేదని ఎన్డీటీవీ సర్వేలో వెల్లడైంది. మే 10వ తేదీ నుంచి మే 22వ తేదీ వరకు లోక్ నీతి, సీఎస్డీఎస్ తో కలిసి ఎన్డీ టీవీ నిర్వహించిన దేశవ్యాప్త సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి.నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు పూర్తయ్యాయి. మరో ఏడాదిలో లోక్ సభ ఎన్నికలతో పాటు పలు కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలను సేకరించే కార్యక్రమం లోక్ నీతి, సీఎస్డీఎస్ తో కలిసి ఎన్డీ టీవీ చేపట్టింది.దేశంలో మరోసారి మోదీ ప్రధాని కావాలని కోరుకునే వారిసంఖ్య 43% గా ఉంది. అలాగే, రాహుల్ గాంధీని ఎప్పుడూ అభిమానించే వారు 26% ఉండగా, మరో 15% మంది భారత్ జోడో యాత్ర తరువాత రాహుల్ ను అభిమానించడం ప్రారంభిం చామ న్నారు. అంటే, మొత్తంగా రాహుల్ ను అభిమానించే వారి సంఖ్య 41% గా ఉంది. అలాగే, రాహుల్ గాంధీ అంటే ఇష్టం లేదని 16%, రాహుల్ గాంధీపై ఎటువంటి అభిప్రాయం లేదని 27% మంది తెలిపారు.కర్నాటక ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ.. మోదీపై దేశ ప్రజల్లో అభిమానం తగ్గలేదు. మరో సారి మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం రావాలని 43% కోరుకున్నారు.38% మంది ఎన్డీయే ప్రభుత్వం మరోసారి గెలవ కూడదని అభిప్రాయపడ్డారు. ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి ఓటేస్తామని సుమారు 40% ఓటర్లు, కాంగ్రెస్ కు ఓటేస్తామని 29% ప్రజలు తేల్చి చెప్పారు. అంటే బీజేపీ ఓట్ షేర్ 2019 లో 37% ఉండగా, 2023 నాటికి 40 శాతానికి పెరిగింది. మరోవైపు కాంగ్రెస్ ఓటు షేరు 2019లో 19% ఉండగా, 2023 నాటికి 29 శాతానికి పెరిగింది.ఇప్పుడు ఎన్నికలు జరిగితే ప్రధాని పదవికి నరేంద్రమోదీనే తమ ఎంపిక అని 43% మంది తేల్చిచెప్పగా, 27% రాహుల్ గాంధీ వైపు మొగ్గు చూపారు. పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ లకు 4% చొప్పున ఓటేశారు. నితిశ్ కుమార్ (1%) కన్నా అఖిలేశ్ యాదవ్ (3%) వైపు ఎక్కువ శాతం మొగ్గు చూపడం విశేషం. కాగా, 2019 లో జరిపిన సర్వేలో ప్రధానిగా మోదీ కావాలని 44% మంది, రాహుల్ ప్రధాని కావాలని 24% మంది కోరుకున్నారు. ప్రధానిగా మోదీని ఎదుర్కొనే సత్తా ఎవరికుందన్న ప్రశ్నకు 34% రాహుల్ గాంధీ పేరు చెప్పారు. 11% కేజ్రీవాల్ ను, మమత బెనర్జీని 4%, అఖిలేశ్ యాదవ్ ను 5% ఎంపిక చేశారు. మోదీని ఎదుర్కొనే సత్తా ఎవరికీ లేదని 9% అభిప్రాయపడ్డారు. ఈ సర్వేలో దేశ వ్యాప్తంగా మొత్తం 71 నియోజక వర్గాల్లో 7202 మంది నుంచి అభిప్రాయాలను సేకరించారు.

# తెలంగాణలో ఆర్వోబీల లొల్లి...

**హైదరాబాద్ :**

రోడ్డు ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ)ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై కేంద్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. నిధులు మంజూరై ఆరు నెలలు దాటినా పనుల్లో పురోగతి లేకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. ఈ మేరకు జాతీయ రహదారులు, రవాణా శాఖ రీజనల్ అధికారి ఎసెకే కుశ్వహా.. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి ఆర్వోబీ సహా రాష్ట్రవ్యాప్తంగా 5 ఆర్వోబీల నిర్మాణానికి కేంద్రం అంగీకారం తెలుపుతూ గతేడాది నవంబర్ లో రూ.432 కోట్ల 84 లక్షలను మంజూరు చేసింది. నిధులు మంజూరై 6 నెలలు దాటినా ఇంతవరకు నిర్మాణ పనుల్లో పురోగతి లేకపోవడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఈనెల 11న కేంద్రానికి లేఖ రాశారు. మరీ ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధి లోని తీగలగుట్ట సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబీ) నిర్మాణంలో జరుగుతున్న జాప్యంవల్ల స్థానిక ప్రజల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడిందని లేఖలో ఆయన పేర్కొన్నారు.తొందరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలుమార్లు రాష్ట్ర ఆర్అండ్‌బీ అధికారులను కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన గడువు ప్రకారం ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు. బండి సంజయ్ రాసిన లేఖ ఆధారంగా కేంద్ర రీజనల్ అధికారి కుశ్వహ.. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. కరీంనగర్ లోని తీగలగుట్టపల్లితోపాటు హన్మకొండ, వరంగల్, నిజామాబాద్, వికారాబాద్ లలో మంజూరైన ఆర్వోబీల నిర్మాణంలోనూ పురోగతి లేని విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇచ్చిన గడువు ప్రకారం వెంటనే ఆర్వోబీ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశిం చారు. కరీంనగర్ లోని తీగలగుట్ట పల్లిలో ఆర్వోబీ నిర్మాణం కోసం బండి సంజయ్ కుమార్ ఎంపీ అయినప్పటి నుంచి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందుకోసం రైల్వే శాఖ మంత్రితోపాటు, రైల్వే బోర్డు చైర్మన్, దక్షిణ మధ్య రైల్వే శాఖ జనరల్ మేనేజర్ సహా ఉన్నతాధికారు లందరినీ కలిసి ఈ మేరకు ప్రతిపాదనలు సమర్పిం చారు. ఆర్వోబీ లేకపోవడంవల్ల జరుగు తున్న ఇబ్బందులను వివరించారు. బండి సంజయ్ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ ఆర్వోబీ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసింది. అందులో భాగంగా రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ఒప్పందం కుదిరింది. ఈ మొత్తం వ్యయంలో 80 శాతం మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మిగిలిన 20 శాతం కేంద్ర ప్రభుత్వం భరించేలా అంగీకారం కుదిరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 2020 సెప్టెంబర్ 15న కన్సెంట్ లెటర్ కూడా ఇచ్చింది.ఆర్వోబీ ఏర్పాటుకు ఎంత వ్యయం అవుతుందనే దానిపై అధ్యయనం చేసిన అధికారులు దాదాపు రూ.100 కోట్ల ఖర్చవుతుందని అంచనా వేశారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ 80 శాతం వాటా కింద రూ.79.84 కోట్లు శాతం వాటా చెల్లించా లంటూ లేఖ రాసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది అనూహ్యంగా యూ టర్న్ తీసుకుంది. ఈ మొత్తాన్ని తాము చెల్లించలేమని, ఆర్వోబీ నిర్మాణాల విషయంలో కేంద్రం కొత్తగా తీసుకున్న విధాన నిర్ణయాన్నే అమలు చేయాలని కోరుతూ మెలిక పెట్టింది. దీంతో కేంద్ర మంత్రిసహా ఉన్నతాధి కారులను కలిసి బండి సంజయ్ చేసిన విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్రం సేతు భారతం కార్యక్రమంలో భాగంగా 100 శాతం నిధులతో రాష్ట్రంలోని 5 ఆర్వోబీలను నిర్మాణానికి ఆమోదం తెలిపి గత నవంబర్లోనే నిధులు మంజూరు చేసింది. అయినా నేటికీ ఆ నిర్మాణాలను పూర్తి చేయకపోవడంతో బండి సంజయ్ ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంతో నిర్ణీత గడువులోగా ఆర్వోబీల నిర్మాణాన్ని పూర్తి చేయాలంటూ రాష్ట్రానికి కేంద్రం లేఖ రాసింది. అనుకున్న సమయానికి పూర్తిచేయాలని ఆదేశించింది.

# తెలంగాణలో సంకీర్ణమా...

**సర్వేలతో మారుతున్న అంచనాలు**

**హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తున్నాయి. మరో ఐదారు నెలల్లో, అంటే సంవత్సరాంతానికి ఎన్నికల క్రతువు ముగుస్తుంది.2024 ప్రారంభం నాటికి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. అయితే కొత్త సంవత్సరంలో ఏర్పడే కొత్త ప్రభుత్వం ఎవరి ప్రభుత్వం? ముఖ్యమంత్రి ఎవరవుతారు ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారా? లేక ఇప్పటికే డీఫ్యాక్టో ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న 'వారసుడు' కేటీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారా? అంటే బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలిస్తే, కేటీఆర్, అత్తెసరు మెజారిటీతో గెలిచినా హంగ్ అసెంబ్లీ ఏర్పడినా మళ్ళీ కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని, పార్టీ కీలక నేతలు కొందరు పిచ్చాపాటి చర్చల్లో పేర్కొంటున్నారు. రేపటి ఎన్నికల్లో బీఆర్ఎస్ కు స్పష్టమైన వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు సైతం అంగీకరిస్తున్నారు. అయితే,బీఆర్ఎస్ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలుస్తుందని,అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కేసీఆర్ ముఖ్యమంత్రిగా బీఆర్ఎస్ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని పార్టీ లోపలా బయటా కూడా చర్చ జరుగుతున్నది. రాష్ట్ర విభజనకు ముందు వైఎస్సార్ క్యాబినెట్ లో తెరాస మంత్రి పదవులు పుచ్చుకున్న విధంగా రేపు కేసేఆర్ సర్కార్ లో కాంగ్రెస్ మంత్రి పదవులు పుచ్చుకోవచ్చని ఇటు బీఆర్ఎస్ వర్గాలు, అటు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతే కాదు ఒకసారి అసెంబ్లీ ఎన్నికలు అయిపోతే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ప్రత్యక్ష పొత్తు కుదిరినా ఆశ్చర్య పోనవసరం లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంటున్నారు. నిజానికి, జాతీయ స్థాయిలో బీజేపీని ఓడించాలనే సంకల్పం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పెద్దగా తేడాలేదు. జాతీయ, ప్రాంతీయ పార్టీలు రెండూ బీజేపీని బూచిగా కాదు, భూతంగా చూస్తున్నాయి. కేంద్రంలో మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతిపక్షాల మనగడ మరీ ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రమాదంలో పడుతుందనే భయం ప్రాంతీయ పార్టీలను వెంటాడుతోంది. అందుకే నిన్నమొన్నట వరకు కాంగ్రెస్ పార్టీ స్నేహ హస్తం అందుకునేందుకు ససేమిరా అన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ , ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ (ఆప్), కర్ణాటక ఫలితాల తర్వాత ఇప్పుడు హస్తం పార్టీతో సహపంక్తి భోజనానికి సిద్ధమంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం కాంగ్రెస్ తో చేతులు కలిపేందుకు సిద్దమే కానీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకునే ఉద్దేశంతో వేచిచూసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే, కాంగ్రెస్ లో కూడా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వంటి కొద్ది మంది నేతలు తప్పించి కాంగ్రెస్ సీనియర్లు చాలా వరకు బీఆర్ఎస్ తో పొత్తుకు సిద్దంగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. అంతే కాదు అసెంబ్లీ ఎన్నికల్లో జరగరానిది జరిగి కాంగ్రెస్ పార్టీకి 80 కి పైగా సీట్లు వస్తే సరే లేదంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కట్టడి చేయలేమని గోదా గోడ దూకే ఎమ్మెల్యేలను అపలేమని స్వయంగా పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. అంతే కాకుండా గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యేలలో మూడొంతుల మంది బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 2018లో గెలిచిన 19 మంది ఎమ్మెల్యేలలో 12 బీఆర్ఎస్ లోకి జంప్ చేశారు. ఈసారి హస్తం గుర్తుపై గెలిచే ఎమ్మెల్యేల సంఖ్య 29దో.. 39దో అయినా మళ్ళీ అదే జరుగుతుందని స్వయంగా పీసీసీ చీఫ్ స్పష్టం చేస్తున్నారు. సో అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటడడం, తెలంగాణలో తొలి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఖాయంగా కనిపిస్తోందని పరిశీలకులు అంటున్నారు.

# ఆన్సర్లు చెప్పలేని టీఎస్పీసీసీ టాపర్

**హైదరాబాద్ :**

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. టీఎస్పీఎస్సీ బోర్డు పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులకు ఏఈఈ పరీక్ష రాసిన ఓ అభ్యర్థి షాకిచ్చాడు. పరీక్షలో టాపర్ల జాబితాలో ఉన్న సదరు అభ్యర్థి పదో తరగతి పిల్లలు సైతం టక్కున జవాబు చెప్పే ప్రశ్నకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలాడు. విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ప్రశ్నా పత్రాల లీకేజీ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసిన సిట్ అధికారులు గ్రూప్1, ఏఈఈ, డీఏఓ పరీక్షల్లో టాప్ మార్కులు సాధించిన అభ్యర్థులను విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏఈఈ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన ఓ అభ్యర్థిని సిట్ అధికారులు (ఏ+బీ)2 ప్రశ్నకు జవాబు చెప్పామన్నారు. అయితే, సదరు అభ్యర్థి నాకు సమాధానం తెలియదని చెప్పటంతో సిట్ అధికారులు బిత్తర పోయినట్టు సమాచారం. మరో ఇరవై ప్రశ్నలు అడుగగా అభ్యర్థి రెండింటికి కూడా జవాబు చెప్పలేదని తెలిసింది.వరంగల్ జిల్లాకు చెందిన విద్యుత్ శాఖ డీఈ పేరు కొత్తగా వెలుగులోకి వచ్చింది. విద్యుత్ శాఖ డీఈ కనుసన్నల్లో ఏఈ పేపర్ చేతులు మారినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో విద్యుత్ శాఖ జూనియర్ అసిస్టెంట్ రవికిషోర్‌ను సిట్ అరెస్ట్ చేసింది. ఆయన 20 మందికి పశ్నాపత్రాలు విక్రయించినట్లు సిట్ బృందం గుర్తించింది. డీఈ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఓ కోచింగ్ సెంటర్‌లో శిక్షకుడిగా పనిచేస్తున్నాడని, అభ్యర్థులతో పరిచయం పెంచుకుని ఈ దందాకు తెరలేపినట్లు సిట్ అధికారులు గుర్తించారు. టాప్ మార్కులు వచ్చిన వారి వివరాలను సిట్ బృందం సేకరిస్తోంది. కాగా, ప్రశ్నపత్రాల లీకేజి కేసులో సిట్ అధికారులు గురువారం మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా, దీంతో ఈ కేసులో నిందితుల సంఖ్య 43కి, అరెస్ట్ అయిన వారి సంఖ్య 42కు చేరింది. ఈ వ్యవహారంలో సూత్రధారులుగా ఉన్న కమిషన్ మాజీ ఉద్యోగులు పులిదిండి ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి ద్వారా అనేక ప్రశ్నపత్రాలు ఒకప్పుడు కమిషన్‌లో పని చేసిన వీరి స్నేహితుడు సురేశ్‌కు చేరాయి.వీటిలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), డివిజినల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏఓ) పేపర్లను తన అపార్ట్‌మెంట్‌లో నివసించే వారికి మధ్యవర్తి ద్వారా విక్రయించాడు. ఈ వ్యవహారంలో నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పూల రవికిశోర్ మధ్యవర్తిగా వ్యవహరించాడు. సురేశ్ గతంలోనే అరెస్టు కాగా.. రవికిశోర్‌తోపాటు ఏఈ, డీఏఓ పేపర్లు ఖరీదు చేసిన అన్నాచెల్లెళ్లు రాయపురం విక్రమ్, దివ్యలను అరెస్టు చేశారు.

# కొత్త పార్టీ లేకపోతే...

# కాంగ్రెస్ గూటికే పొంగులేటి, జూపల్లి ?

**హైదరాబాద్ :**

తెలంగాణ సీనియర్ రాజకీయ నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు ఏ పార్టీలో చేరుతారన్నదానిపై ఎడతెగని చర్చ జరుగుతోంది. ఈటల, పొంగులేటి, జూపల్లి రహస్య భేటీ నిర్వహించారు. గన్‌మెన్లను కూడా తీసుకెళ్లకుండా ఈటల జూపల్లి, పొంగులేటితో ఏం చర్చించా రనన్న అంశంపై ఉత్కంఠ రేపుతోంది. మరో వైపు కాంగ్రెస్ కూడా ఈ ఇద్దరిని హస్తం గూటికి చేర్చేందుకు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేసింది.. దీంతో ఏ పార్టీలో చేరాలనే విషయంలో ఈ ఇద్దరు నేతలు మల్లగుల్లలు పడుతున్నారు. అసెంబ్లి ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను బరిలో నిలపాలనే పట్టుదలతో బీజేపీ నాయకత్వం ఉంది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో అసం తృప్తి నేతలే టార్గెట్‌గా ఆ పార్టీ ప్రయ త్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లాలో బలమైన నేత , మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, మహబూబ్‌నగర్ జిల్లా రాజకీ యాల్లో కీలక నేత, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును ఎలాగైనా బీజేపీలోకి తీసుకు రావాలన్న పట్టుదలతో బీజేపీ ఉంది. అయితే బీజేపీలో చేరే విషయమై పొంగులేటి, జూపల్లి తేల్చకపో వడంతో సస్పెన్స్ కొనసాగుతోంది. వారిని ఎలాగైనా తమ వైపు తిప్పుకునేలా బీజేపీ పావులు కదుపుతోంది. హైకమాండ్ నుంచి వచ్చిన సూచనల మేరకు పొంగులేటి, జూపల్లితో ఈటల సమావేశం అయినట్లుగా చెబుతున్నారు. అలా అయితే అందులో రహస్యం ఎందుకని కొంత మంది డౌట్. పొంగులేటి, జూపల్లి కొత్త పార్టీ పెట్టబోతున్నా రని, ఆ క్రమంలోనే ఈటల వారితో రహస్య భేటీ జరిపినట్లు మరో ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో కొత్త నేతల చేరికలు బీజేపీకి తలనొప్పిగా మారాయి. కొత్త నేతల చేరడం అటుంచితే పార్టీ లో ఉన్న నేతలు కూడా చేజారే ప్రమాదముందన్న ఆందోళన బీజేపీ నేతల్లో వ్యక్తమవు తున్నట్లు చర్చ జరుగుతోంది. ఈటలపై బీజేపీ శ్రేణుల్లోనే అనుమానాలు నెల కొనడంతో పొంగులేటి, జూపల్లితో జరిగిన చర్చల్లో వారిని బీజేపీకి ఆహ్వానించే అంశాన్ని చర్చించారా..? లేక బీజేపీలోకి రావడంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని పరిస్థితుల్లో పరోక్షంగా ప్రయోజనం కలిగించే ప్రత్యామ్నాయాలపై ఈటల వారితో చర్చించారా..? అని కొంత మంది బీజేపీ రాష్ట్ర నేతలు అనుమానంప డుతున్నారు. తమ నిర్ణయాన్ని పొంగులేటి, జూపల్లి ప్రకటించకపోవడంతో వారి రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఉమ్మడి శత్రువైన బీఆర్ఎస్‌ను రానున్న ఎన్నికల్లో ఓడించడాని బీజేపీ దగ్గరున్న వ్యూహాలు, తెలంగాణలో బీజేపనీకి ఉన్న బలం, ప్రజల్లో ఆదరణ, ఎన్ని సీట్లలో గెలుపు సాధ్యం తదితర అంశాలపై పొంగులేటి, జూపల్లి కి అనుమానాలు న్నాయి. కాంగ్రెస్ కు గ్రామ గ్రామాన క్యాడర్ ఉండటంతో పాటు కర్ణాటక ఎన్నికల తర్వాత ఓ వేవ్ వచ్చింది. ఈ కారణంగా ఆ పార్టీ వైపు చూసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది .రేవంత్ రెడ్డి వారు వస్తారని గట్టి నమ్మకంతో ఉన్నారు.

# గోల్డ్ షాపులో గ్యాంగ్ సీన్...

**హైదరాబాద్ :**

హైదరాబాద్ లో సినిమా సీన్ తరహాలో ఓ చోరీ జరిగింది. మోండా మార్కెట్ లోని జ్యూవెలరీ షాపులో ఐటీ అధికారులమంటూ తనిఖీలు చేసిన దుండగులు 17 బంగారం బిస్కెట్లు ఎత్తుకెళ్లారు. హైదరాబాద్ లో గ్యాంగ్ సినిమా తరహా ఘటన చోటుచేసుకుంది. ఐటీ అధికారులమంటూ జ్యూవెలరీ షాపులోకి ఎంట్రీ ఇచ్చిన దుండగులు... తనిఖీల పేరుతో హడావుడి చేశారు. సిబ్బందిని నిర్బంధించి సోదాలు చేశారు. చివరికి లెక్కకు మించిన బంగారం ఉందంటూ 1700 గ్రాముల బంగారంతో ఉడాయించారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో పట్టపగలే దుండగులు చోరీకి పాల్పడ్డారు. శనివారం రద్దీగా ఉండే మోండా మార్కెట్‌లోని బాలాజీ జ్యూవెలరీ షాపునకు వచ్చారు ఐదుగురు వ్యక్తులు. రావడంతోనే ఐటీ అధికారులమంటూ కవరింగ్ ఇచ్చి గోల్డ్ కొనుగోలులో అవక తవకలకు పాల్పడ్డారని బెదిరింపులకు పాల్పడ్డారు. షాపు మొత్తం తనిఖీ చేయాలని సిబ్బందిని ఒక పక్కన కూర్చోబెట్టారు. షాపులో ఉన్న 1700 గ్రాముల బంగారానికి లెక్కలు సరిగాలేవని, అందుకు సంబంధించి ఎలాంటి ట్యాక్స్ చెల్లించలేదని దుండగులు బెదరించారు. ఆ బంగారం స్వాధీనం చేసుకుంటున్నామని చెప్పి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్కడి నుంచి బంగారంతో పరారయ్యారు.దుండగులు వెళ్లిపోయిన తర్వాత బంగారం షాపు యజమాని మిగతా జ్యూవెలరీ షాపులకు ఐటీ అధికారులు వచ్చి తనిఖీలు చేసిన విషయం చెప్పాడు. ఐటీ అధికారులు అలా వచ్చి తనిఖీలు చేయరని, నోటీసులు ఇస్తారని చెప్పడంతో అనుమానం వచ్చిన షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఐటీ అధికారులతో మాట్లాడిన పోలీసులు జ్యూవెలరీ షాపులో తనిఖీలు చేసింది నకిలీ ఐటీ అధికారులని నిర్ధారించుకు న్నారు. సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు నకిలీ ఐటీ అధికారుల పేరుతో సోదాలు చేసినట్టు గుర్తించారు. షాపు యజమానికి ఎలాంటి అనుమానం రాకుం డా ఐటీ అధికారులు ఎలా తనిఖీలు చేస్తారో అదే విధంగా తనిఖీలు చేశారన్నారు. ఈ ఘటన తర్వాత నిందితులు సికింద్రాబాద్ నుంచి ఉప్పల్ వైపు పారిపోయినట్లు పోలీసులు సీసీ కెమెరాల్లో గుర్తించారు.సికింద్రాబాద్ మోండా మార్కెట్ పరిధిలో జ్యూవెలరీ చోరీ ఘటనలో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నిందితుల కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్టు డీసీపీ చందన దీప్తి తెలిపారు. సీసీ కెమెరాలను పరిశీలించి మొత్తం ఆరుగురికి ఈ ఘటనతో సంబంధం ఉన్నట్టు గుర్తించా మన్నారు. మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన రివెన్ మధుకర్ బవర్ నాలుగు నెలల క్రితం మోండా మార్కెట్‌లో బంగారం దుకాణం పెట్టుకున్నారు. మధుకర్ సొంతూరు వెళ్లడంతో అతని బంధువు వికాస్ ఖేదకర్ మోండా మార్కెట్ లోని గోల్డ్ షాప్‌లో తయారీ పని చూసుకుంటున్నాడు. వికాస్ ఖేదర్ దిల్‌సుఖ్‌నగర్‌లో బంగారం షాపు నిర్వహిస్తున్నాడు. నకిలీ ఐటీ అధికారులు చోరీకి పాల్పడిన ఘటనలో మొత్తం ముగ్గురు పనివాళ్లు షాపులో ఉన్నారు. ఐటీ అధికారులమని ఐడీ కార్డులు చూపించిన దుండగులు... మొత్తం 17 బంగారం బిస్కెట్లు చోరీ చేశారు. గోల్డ్ స్వాధీనం చేసుకున్న తర్వాత పనివాళ్లను లోపల పెట్టి బయట గడియపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ చోరీ తెలిసిన వాళ్ల పనేనని పోలీసులు భావిస్తున్నారు. నిందితులను తర్వలోనే పట్టుకుంటామని డీసీపీ దీప్తి తెలిపారు. ఇప్పటికే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయన్నారు.

# ప్రతిపక్షాలకు జీవో ట్రిబుల్ వన్ భయం

**హైదరాబాద్ :**

జీవో 111 ఎత్తివేత అంశం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఆంక్షలను ఎత్తివేస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో... ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ప్రతిపక్ష పార్టీల స్పందనలో ఓ అంశం చాలా ఆసక్తికరంగా మారింది. జీవో 111 ఎత్తివేతకు ఆమోదముద్ర వేసింది తెలంగాణ కేబినెట్. ఈ అంశంపై గతంలోనే అసెంబ్లీ వేదికగా సీఎం కేసీఆర్ నిర్ణయం ప్రకటించగా... అందుకు అనుగుణంగానే సర్కార్ కూడా ముందుకెళ్తోంది. తాజాగా 111 జీవో రద్దుకు కేబినెట్ ఆమోదం తెలపటంతో....84 గ్రామాల పరిధిలో సంబరాలు మిన్నంటాయి. తమ ప్రాంతం ఇక అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తుందని స్థానికులు అభిప్రాయపడుతుంటే.... ప్రతిపక్ష పార్టీలు, పర్యావరణవేత్తలు, ప్రజాసంఘాలు జీవో 111 ఎత్తివేతను ఖండిస్తున్నాయి. కేవలం రియల్ దందా కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇదిలా ఉంటే... ప్రతిపక్ష పార్టీలు ఎంత ఘాటుగా స్పందిస్తున్నప్పటికీ, కీలకమైన ఓ విషయాన్ని మాత్రం ప్రస్తావించటం లేదు. ఇదీ కాస్త ఆసక్తికరంగా మారినట్లు అయింది. అయితే దీనికి ఓ లెక్క ఉందన్న చర్చ వినిపిస్తోంది. 111 ఎత్తివేత వెనుక ఇన్ సైడ్ ట్రేడింగ్ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. 2019 జనవరి తర్వాత 111 జీవో పరిధిలో కొనుగోలు చేసిన భూముల వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తోంది. ఎన్జీటీని కూడా ఆశ్రయిస్తామని అంటోంది. ఇదే విషయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డే చెప్పారు. ఇదిలా ఉంటే... బీజేపీ నేతలు కూడా సర్కార్ పై దుమ్మెత్తిపోస్తున్నారు. రియల్ ఎస్టేట్ దందాకు తెరలేపిందని... ఎన్నికలకు నిధులు సమీకరించుకోవడం కోసమే కేసీఆర్? 111 జీవో ఎత్తివేయడానికి సిద్ధమయ్యారని అంటోంది. అయితే ఇవన్నీ మాట్లాడుతున్నప్పటికీ... ఓ విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పలేకోపోతున్నాయి. తాము అధికారంలోకి వస్తే జీవో 111 ఎత్తివేత నిర్ణయాన్ని రద్దు చేస్తామని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు స్పష్టం చేయలేకపోతున్నాయి. బీఆర్ఎస్ సర్కార్ ను అన్ని విధాలా కార్నర్ చేస్తున్నప్పటికీ...ఈ అంశాన్ని నొక్కి చెప్పటం లేదు. పర్యావరణంతో పాటు హైదరాబాద్ లోని జంట జలాశయాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంటుండగా... తాము అధికారంలోకి రాగానే తాజా నిర్ణయాన్ని రద్దు చేస్తామని మాత్రం అనటం లేదు. దీనికి ఓ లెక్క ఉందన్న చర్చ వినిపిస్తోంది. ఈ పరిధిలోకి వచ్చే భూములు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్నాయి. తాజా నిర్ణయంతో అక్కడి రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. తమ ప్రాంతానికి మహర్దశ వచ్చిందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎత్తివేత నిర్ణయాన్ని రద్దు చేస్తామని ప్రకటనలు చేస్తే... వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్న వాదన కూడా ఓవైపు నుంచి వినిపిస్తోంది. అలాంటి ప్రకటనలే చేస్తే... స్థానిక ప్రజల నుంచి వ్యతిరేకత కూడా తలెత్తే అవకాశం ఉందన్న విశ్లేషణలు, అభిప్రాయాలు వస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జీవో 111 ఎత్తివేత నిర్ణయం కూడా పలు నియోజకవర్గాల్లో రాజకీయాలను ప్రభావితం చేసే అంశంగానే కనిపిస్తోంది. అది అధికార పార్టీకి లాభం చేకూరుస్తుందా..? లేక ప్రతిపక్ష పార్టీలకు మైలేజ్ ను ఇస్తుందా..? అనేది చూడాలి.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి నేత ఆంజనేయులు

**కొత్తపేట**

కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, అమలాపురం నియోజకవర్గం ఇన్చార్జి అయితా బత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం సమనస గ్రామానికి చెందిన టిడిపి నేత, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు రాజమండ్రిలో జరిగిన మహానాడుకు వెళ్లి తిరిగి వస్తుండగా మందపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. దీంతో అతడి మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా డెడ్ బాడీని అనాథ శవంలా వదిలేశారని టిడిపి నేతలు మండిపడ్డారు. కనీసం మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్సో పెట్టకపోవడం శోచనీయమన్నారు. డెడ్ బాడీ నుంచి వచ్చిన రక్తం మంచం, నేలపైన పారిందన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి నేత, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటామని టిడిపి నేతలు రెడ్డి అనంత కుమారి, అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. మృతి చెందిన విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. పార్టీ నేతను కోల్పోవడంపై వారు విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పాట్నా వేదికగా విపక్షాల భారీ మావేశం.. !

**న్యూఢిల్లీ :**

"ప్రతిపక్షాల ఐక్య కూటమి" ఏర్పాటుకు కసరత్తు ముమ్మరమవుతోంది. పాట్నా వేదకగా జనవరి 12న విపక్షాల భారీ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో 2024 ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహ రచన జరుగనుంది. 18కి పైగా భావసారూప్యత కలిగిన పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటా యని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సన్నాహక సమావేశమని, విపక్ష పార్టీల ప్రధాన సమావేశం ఆ తరువాత జరుగుతుందని విపక్ష పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని సమర్ధవంతంగా ఎదుర్కొనే విపక్ష పార్టీలతో 'ఐక్య కూటమి' ఏర్పాటు కోసం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కొద్ది నెలలుగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. విపక్ష పార్టీలు, నేతలను కలుసుకుంటున్నారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహల్ గాంధీ, మమతాబెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల ప్రముఖులను ఇప్పటికే ఆయన కలుసుకున్నారు. నితీష్ కుమార్ ప్రతిపాదించిన "వన్-ఆన్-వన్" వ్యూహానికి మమతా బెనర్జీ సైతం సుముఖత వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా ప్రకారం ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీలు బీజేపీతో నేరుగా తలబడతాయి. బీజేపీ-కాంగ్రెస్ ముఖాముఖీ తలపడే 200కు పైగా సీట్లలో కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీలు బలపరుస్తాయి.

# నక్సల్బరి ఉద్యమమే నేటి పరిస్థితులకు ప్రత్యామ్నాయం

**మీడియా సమావేశంలో మూడు విప్లవ సంస్థలు**

**హైదరాబాద్ :**



గత 56 సంవత్సరాలుగా ఎన్నో ఆటు పోటులను, నిత్య నిర్బంధాలను తట్టుకొని సాహసోపేతంగా ముందుకు సాగుతున్న విప్లవ వసంత మేఘ గర్జన నక్సల్బరీ ఉద్యమమే నేటి భారత రాజకీయ పరిస్థితులకు ప్రత్యాన్యాయం అన్ని సిపిఐ (ఎం,ఎల్) క్రాంతి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, సిపిఐ (ఎం.ఎల్) రాంచంద్రన్ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, సిపిఐ (ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. హైదరాబాద్, హైదర్గాగూడ, ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ 56 వసంతాలు పూర్తి చేసుకొన్న నక్సల్బరీ ఉద్యమానికి విప్లవ జేజేలు తెలియజేస్తూ మూడు విప్లవ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నక్సల్బరీ ఉద్యమం, ప్రస్తుత భారతదేశ రాజకీయ పరిస్థితులను వివరించారు. భారత విప్లవోద్యమాన్ని నిర్మించుటకు ఎందరో కామ్రేడ్స్ తమ ప్రాణాలు సహితం దారపోశారని గుర్తుచేశారు. కామ్రేడ్స్/ చారుమజుందార్, చంద్రపుల్లారెడ్డి, రాంచంద్రన్, సత్యం, కైలాసం, నిర్మల, స్నేహలత, పి. రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య.. జార్జ్, జంపాల, జానకిరాంరెడ్డి, నారాయణ, శాంత, అరుణ, జయ, సామా అంతిరెడ్డి, మధుసూదన్ రాజ్, వినోద్, చినబాబు లాంటి వందల వేలనుంది మెరికల్లాంటి నాయకులు, కార్యకర్తల త్యాగాలను నేటికి భారత విప్లవోద్యమం సజీవంగా నిలబెట్టుకొంటూ వస్తున్నదని తెలియజేశారు. చారిత్రక, ప్రాముఖ్యత కలిగిన నక్సల్బరీ ఉద్యమం నూతన ప్రజాస్వామిక విప్లవానికి ఇరుసుగా వ్యవసాయిక విప్లవోద్యమం విజయవంతం కోసం దున్నేవానికే భూమి దక్కాలనే నినాదానికి ప్రేరణగా నిలిచిందని అన్నారు. భూమి, భుక్తి, విముక్తే లక్ష్యంగా మార్చిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానం వెలుగులో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో శ్రీకాకుళం, గోదావరిలోయ రైతాగ ప్రతిఘటన పోరాటాలు ఉవ్వెత్తున ఎగిస్తాయని అన్నారు. రోజు రోజుకు దళారి దోపిడీ పాలకవర్గాల పట్ల ప్రజలకు పెరుగుతున్న అసంతృప్తిని, కోపాగ్నిని ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాలపై మరల్చకుండా కొన్ని కుహనా విప్లవ సంస్థలు పక్కదారి పట్టిస్తున్నాయని అన్నారు. కులం, మతం, ప్రాంతం లాంటి వేర్పాటువాద ఉద్యమాల ద్వారా ప్రజల మౌలిక సమస్యలను మరుగునపరిచి విష విద్వేషాలు పెంచి పోషిస్తున్నారని గుర్తుచేశారు. ఆనాడు సిపిఐ, సిపిఎం చేసిన ద్రోహమే నేడు కూడా పాలకవర్గాలు పక్కన చేరి, ప్రజల ప్రయోజనాలను, విప్లవోద్యమాలను తీవ్రంగా నష్ట పరుస్తున్నాయని ఎత్తిచూపారు. నేడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని, మోడీ కాషాయ కూటమి ప్రజల సంపదను కొల్లగొడుతూ, ప్రభుత్వ ఆస్థులను కారుచౌకగా తమ అనునయులకు కట్టబెడుతున్నదని దుయ్యబట్టారు. గుప్పెడుమంది బడాబాబులు ప్రయోజనాల కోసం దేశాన్ని అప్పులమయంగా మార్చడమే కాకుండా అడవుల్లో ఉన్న ఖనిజం, నిధి నిక్షేపాలు, రంగురాళ్ళు లాంటివి లూటీ చేయడానికి, నేడు దండకారణ్యంలో మావోయిస్టులు అనే పేరుతో మిలటరీ, గ్రేహౌండ్స్, పోలీసు బలగాలు అదివాసీ ప్రజలపై దాదులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆదివాసి గూడెంలలో బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి, ఆదివాసులను కాందిశీకులుగా మార్చారని ఆగ్రహించారు. పట్టణ ప్రజల పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న వారిని అర్బన్ నక్సలైట్లు పేరిట తప్పుడు కేసులు బనాయించి జైలుగోడల మధ్య బంధిస్తున్నారని. అన్నారు. మరోపక్క దళిత, ఆదివాసి, ముస్లిం, క్రిస్టియన్ ఇతర మైనారిటీ వర్గాలపై ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ లాంటి మతోన్మాద సంస్థలు భౌతిక దాడులకు పాల్పదుతూ ప్రజలను తీవ్ర అభద్రతా భావానికి గురి చేస్తున్నాయని, ఇలాంటి ఆటవిక పాలనను తీవ్రంగా నిరసిస్తూ మోదీ కాషాయ కూటమిక్ వ్యతిరేకంగా అవకాశవాద, లొంగుబాటు: రాజకీయ బలంగా తిరస్కరిస్తూ ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాలను నిర్మించాల్సిన అవసరన్ని వివరించారు. కలిసివచ్చే శక్తులు, సంస్థలు, వ్యక్తులతో కలిసి మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో మల్లేపల్లి ప్రభాకర్, బుద్ధ సత్యనారాయణ, షేక్షావతితో పాటు ఇవ్వు జంటనగరాల కన్వీనర్ ఐడిగే వెంకటేష్ అఖిల భారత విప్లవ మహిళాసంఘం రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సంపంగి పద్మ, ఎన్. చిట్టిబాబు పాల్గొన్నారు.

# మామునూరు విమానాశ్రయం కొలిక్కి వచ్చేనా

**వరంగల్**

వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటులో స్థల సేకరణ యథాతథ స్థితిలోనే ఉంది. మంత్రి కేటీఆర్ దాదాపు ఏడాదిన్నర నుంచి రెండుసార్లు గ్రేటర్ వరంగల్‌లో పర్యటించారు. ఆయా సమయాల్లో సంబంధిత అధికారులకు విమానాశ్రయ స్థల సేకరణకు ఆదేశాలిచ్చారు. అయినప్పటికీ రైతుల నుంచి భూ సేకరణ విషయంలో అధికారులు ఇప్పటికీ కచ్చితమైన నిర్ణయం తీసుకోలేకపోయారు .భూమికి బదులు భూమి..ఎయిర్‌పోర్ట్ కోసం 737.02 ఎకరాలు ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉంది. అయితే వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ ప్రకారం ఫేస్?1 కింద 179.41 ఎకరాలు, ఫేస్?2 కింద 264.45 ఎకరాలు భూమి సేకరించి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడున్న మామునూరు ఎయిర్‌పోర్ట్ భూమికి అదనంగా 253 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కేటాయిస్తే, ఎ?320 తరహాలో అభివృద్ధి చేయడానికి వీలవుతుంది.

దీనికనుగుణ ంగా ఆర్అండ్‌బీ ఇంజనీర్ ఇన్ చీఫ్ చేసిన గూగుల్ సర్వే ద్వారా వరంగల్ కోట మండలం నక్కలపల్లి, గాదెపల్లి, మామునూరు పరిధిలో అక్కడి రైతులకు చెందిన 249.33 ఎకరాల భూమి అందుబాటులో ఉందని నిర్ధారించారు. అయితే మామునూరు ఎయిర్ పోర్ట్‌ను ఆనుకుని పీవీ నర్సింహారావు పశు సంవర్ధక విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూములు 373.02 ఎకరాలున్నాయి. వీటిని వరంగల్ కోట రెవెన్యూ విభాగానికి అప్పగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. భూనిర్వాసితులకు తిరిగి భూమి ఇచ్చేందుకు వీలుంటుందని రెవెన్యూ అధికారులు కలెక్టర్ ప్రావీణ్యకు నివేదిక ఇచ్చారు. నివేదికను పరిశీలించిన కలెక్టర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హనుమకొండలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వివరించారు. ఇలా చేయడం ద్వారా మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ సులువవుతుందని పేర్కొన్నారు. కాగా.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మీనమేషాలు..భూసేకరణ చట్టం కింద రైతుల నుంచి సేకరించే స్థలానికి పరిహారం ఇవ్వాలా? లేక భూమికి బదులు భూమి కేటాయించాలా? అనే దానిపై అధికారులు ఇన్నాళ్లూ మీనమేషాలు లెక్కిస్తూ వచ్చారు. చిన్న నగరాలను రాష్ట్ర రాజధానులు, దేశ రాజధానులతో కలిపేందుకు కేంద్రం 2016లో ఉడాన్ (ఉడో దేశ్‌కీ ఆమ్ నాగరిక్) పథకం కింద మామునూరు విమానాశ్రయాన్ని గతేడాది సెప్టెంబర్‌లో ఎంపిక చేశారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పలుమార్లు గుర్తు చేసింది. దీనిపై సుదీర్ఘ కసరత్తు చేసిన కలెక్టర్ ప్రావీణ్య రెవెన్యూ అధికారుల సూచనలను పరిగణనలోకి తీసుకుని భూనిర్వాసితులకు భూమి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కసరత్తు చేస్తున్నారు. అక్కడ సానుకూలంగా నిర్ణయం వస్తే మామునూరు విమానాశ్రయ స్థల సేకరణ వేగిరం చేసే అవకాశన్నట్లు తెలుస్తోంది...

# ఆర్థిక మాంద్యంలో జర్మనీ

**న్యూఢిల్లీ :**




జర్మనీలో ఆర్థిక మాంద్యం భారత్ ఎగుమతులపై ప్రభావం చూపించనుంది అయితే ఆ ప్రభావం రసాయనాలు, మెషినరీ, దుస్తులు, ఎలక్ట్రానిక్స్ రంగాలపై ప్రభావం పడుతుందన్నారు. అయితే ఎంత శాతం ఉంటుందో ఇప్పుడే చెప్పడం తొందరపాటే అవుతుందన్నారు సీఐఐ నిపుణులు.'2022లో భారత ఎగుమతుల్లో 4.4 శాతం జర్మనీకి వెళ్లాయి. ఆర్గానిక్ కెమికల్స్, మెషినరీ, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, ఫుట్‌వేర్, ఉక్కు, స్టీల్ వస్తువులు, తోలు వస్తువుల రంగాల నుంచి ఎగుమతులు ఎక్కువగా ఉన్నాయి. అయితే భారత ఎగుమతులపై జర్మనీ ఆర్థిక మాంద్యం ప్రభావం గురించి ఇప్పుడే చెప్పడం తొందరపాటే అవుతుంది. పైన చెప్పిన రంగాలపై మాత్రం కొంత ఉంటుంది' అని సంజయ్ బుధియా అన్నారు. పెరుగుతున్న ఇంధన ధరల వల్లే జర్మనీ వరుసగా రెండు త్రైమాసికాల్లో ఆర్థికమాంద్యంలోకి జారుకుందని, ఐరోపా కూటమి ఇబ్బంది పడుతోందని ఆయన చెప్పారు. 'కూటమిలోని అతిపెద్ద ఎకానమీ రెసెషన్‌లోకి జారుకోవడం వల్ల మొత్తం ఐరోపా ఒత్తిడి చెందుతోంది. భారత్ మొత్తం ఎగుమతుల్లో 14 శాతం ఈయూకే వెళ్తాయి. జర్మనీ ప్రధాన దిగుమతి దారుగా ఉండగా నెదర్లాండ్స్, బెల్జియం, ఇటలీ, ఫ్రాన్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి' అని సంజయ్ తెలిపారు. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ అంచనాల ప్రకారం భారత్‌పై జర్మనీ ఆర్థిక మాంద్యం ప్రభావం రెండు బిలియన్ డాలర్ల మేర ఉండొచ్చని సంజయ్ అన్నారు. స్మార్ట్ ఫోన్లు, ఫుట్‌వేర్, లెథర్ ఉత్పత్తుల రంగాలు ఇబ్బంది పడతాయని వెల్లడించారు. మన దేశంలో పెట్టుబడుల పైనీ ఈ ప్రభావం ఉంటుందన్నారు. రెసెషన్ వల్ల జర్మనీ భారత్ నుంచి తక్కువ ధర ఉత్పత్తులు కొనుగోలు చేయొచ్చని అంచనా వేశారు. ఫలితంగా జర్మనీ పెట్టుబడుల ప్రభావం తగ్గుతుందన్నారు. భారత్‌కు వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో జర్మనీ ర్యాంకు తొమ్మిదిగా ఉంది. రవాణా, ఎలక్ట్రిక్ ఉత్పత్తులు, మెటలర్జికల్ ఇండస్ట్రీస్, ఇన్సూరెన్స్ వంటి సర్వీసెస్, కెమికల్స్, నిర్మాణం, ట్రేడింగ్, ఆటో మొబైల్ రంగాల్లో 2000 నుంచి 2022 మధ్య 13.6 బిలియన్ డాలర్ల మేర ఇన్వెస్ట్ చేసింది. ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి జారుకోవడం మొదలైంది. ఐరోపాలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, జర్మనీ రెసెషన్‌లోకి జారుకుంది. వరుసగా రెండో క్వార్టర్లోనూ ఆ దేశ జీడీపీ కుంచించుకుపోయింది. క్యాలెండర్ ఇయర్లో సవరించిన ధరల ప్రకారం స్థూల జాతీయ ఉత్పత్తి 0.3 శాతానికి పడిపోయింది. 2022లోని చివరి మూడు నెలల్లోనూ జీడీపీ 0.5 శాతానికి పడిపోవడం గమనార్హం. జర్మనీ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవడానికి రష్యా-ఉక్రెయిన్ యుద్ధమే ప్రధాన కారణం! అతి తక్కువ ధరకు క్రూడాయిల్, గ్యాస్‌ను ఎగమతి చేసే రష్యాపై ఆంక్షలు విధించడం వారికి చేటు చేసింది. కూర్చున్న కొమ్మనే నరికేసినట్టు మారింది! ఆర్థిక శాస్త్రం ప్రకారం వరుసగా రెండు త్రైమాసికాల్లో జీడీపీ కుంచించుకుపోతే ఆర్థిక మాంద్యం వచ్చినట్టుగా భావిస్తారు. ముందుగా అంచనా వేసిన సున్నా శాతాన్ని ఈ త్రైమాసికంలో నెగెటివ్ గ్రోత్ కిందకు ఫెడరల్ స్టాటిస్టిక్స్ ఏజెన్సీ సవరించింది.

# ఈశాన్య భారత్ కు వందే భారత్ ఎక్స్‌ప్రెస్

## రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**గువహటి (అసోం)**



ఈశాన్య భారతదేశపు మొట్టమొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం ప్రారంభించారు. ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సోమవారం నుంచి గౌహతి-న్యూ జల్‌పైగురి మార్గంలో నడుస్తోంది. ఈశాన్య ప్రాంత ప్రజలు రైల్వే ప్రయాణంలో ఆనందాన్ని పొందేందుకు తీసుకున్న చర్యలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అస్సాంలో మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఫ్లాగ్ ఆఫ్ చేశారని ప్రభుత్వ అధికారి తెలిపారు. అత్యాధునిక వందేభారత్ రైలును ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. బొంగైగావ్-దుధ్నోయి- మెండిపతేర్, గౌహతి-చాపర్ముఖ్ కొత్తగా విద్యుద్దీకరించిన రైలు మార్గాలను కూడా ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు.

# డీకే శివకుమార్‌తో షర్మిల భేటీ..

## 15 రోజుల్లో రెండోసారి

**బెంగళూరు**



తెలంగాణ రాజకీయాల్లో వైఎస్ షర్మిల హాట్ టాపిక్‌గా మారింది. రాబోయే ఎన్నికల్లో షర్మిల పార్టీ ఎవరికి మద్దతు ఇస్తుందనేదానిపై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆమె మరోసారి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ కావడం ఆసక్తి రేపుతోంది. సోమవారం షర్మిల డీకే శివకుమార్‌తో సమావేశం అయ్యారు. బెంగళురులో డీకేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి డీకే ఎంతో శ్రమించారని కష్టానికి తగిన ఫలితం దక్కిందని షర్మిల పుష్పగుచ్చం ఇచ్చి డీకేను అభినందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని షర్మిలతో డీకే గుర్తు చేశారు. కాగా ఇటీవల డీకే పుట్టిన రోజు సందర్భంగా షర్మిల బెంగళూరుకు వెళ్లి శుభాకాంక్షలు చెప్పి వచ్చారు. అయితే 15 రోజుల్లో డీకేతో షర్మిల రెండు సార్లు భేటీ కావడం హాట్ టాపిక్ అవుతోంది.కాంగ్రెస్‌తో పొత్తు కోసమేనా?:డీకే శివకుమార్‌తో షర్మిల వరుస భేటీలు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిగా మారుతున్నాయి. వైఎస్సార్ టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతున్నారని అది సాధ్యం కాని పక్షంలో పొత్తు పెట్టుకుని కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ఇదే సమయంలో ఏపీ కాంగ్రెస్ పగ్గాలు షర్మిలకు ఇచ్చే విషయంలో చర్చ జరుగుతోందనే టాక్ కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. కేసీఆర్, జగన్ లక్ష్యంగా షర్మిలను కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ వ్యవహారాన్ని స్వయంగా ప్రియాంక గాంధీనే పరిశీలిస్తున్నారనే ఊహాగానాలు గత కొంత కాలంగా తెలుగు పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. షర్మిల కాంగ్రెస్‌లోకి వచ్చే విషయాన్ని డీకే ద్వారా అధిష్టానం డీల్ చేస్తోందనే టాక్ ఉంది. ఈ క్రమంలోనే ఆమె వరుసగా కర్ణాటకకు వెళ్లి మరి శివకుమార్‌తో సమావేశం అవుతోందనే ప్రచారం గుప్పుమంటోంది. అయితే వైఎస్సార్ టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారనే ప్రచారంపై షర్మిల ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. విలీనం చేసేందుకు తాను పార్టీ పెట్టలేదని చెప్పారు. కాగా షర్మిలకు బెంగళూరులో వ్యాపారాలు ఉన్నాయని ప్రస్తుతం అక్కడ కర్ణాటక ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతం నుంచి తమ కుటుంబానికి డీకే కుటుంబానికి ఉన్న అనుబంధం కారణంగా ఆమె మర్యాదపూర్వకంగా కలుస్తోందనేది వైఎస్సార్ టీపీ వర్గాలు పైకి చెబుతున్నప్పటికీ షర్మిల తీరు సర్వత్ర ఉత్కంఠ రేపుతోంది. ఓ వైపు తెలంగాణ పీసీసీ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూనే కర్ణాటక పీసీసీ డీకే శివకుమార్‌ను మాత్రం షర్మిల ఆకాశానికెత్తడం అంతుచిక్కని వ్యవహారంగా మారుతోంది. దీంతో షర్మిల వరుస భేటీల వెనుక రాజకీయ మతలబు ఏంటీ అనేది చర్చనీయాంశంగా మారుతోంది.

# గౌహతిలో రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురు మృతి

**గౌహతి:**



అసోం రాష్ట్రంలోని గౌహతిలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, మరికొందరికి గాయాలు అయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి గౌహతిలోని జలుక్‌బరి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో ఏడుగురు మరణించారని గౌహతి జాయింట్ పోలీస్ కమిషనర్ తుబే ప్రతీక్ విజయ్ కుమార్ చెప్పారు.ప్రాథమిక విచారణ ప్రకారం మృతులు విద్యార్థులని ప్రతీక్ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామని పోలీసులు చెప్పారు. అతి వేగంగా వచ్చిన కారు గూడ్స్ వాహనాన్ని ఢీకొందని పోలీసులు వివరించారు.

# ఉచిత హెల్త్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలి

## సీజనల్ వ్యాధులు ఐన జలుబు, దగ్గు, బిపి, షుగర్ ల పట్ల అవగాహన

**హైదరాబాద్ :**



గాజులరామారం పవన్ పుత్ర ఎంటర్ ప్రైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. వి రావు అధ్వర్యంలో గాజులరామారం లో ఉషా ముల్లపూడి సెంటర్ దగ్గర ఉచిత ఆరోగ్య శిబిరం ను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ను పరిశీలించి ఈ లాంటి కార్యక్రమాలు ను భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ శిబిరం ను ఏర్పాటు చేసిన సిబ్బంది మొత్తానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మరియు రవి హీలియస్ హాస్పిటల్ ఎండి డా. విజయ్ భాస్కర్ గౌడ్ లు పాల్గొని రోగులకు మందులను పంపిణీ చేసి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. చైర్మన్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఈ హెల్త్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తు లో ఇలాంటి క్యాంప్ లను నిర్వహించి పేదలను ఆదుకుంటామని తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డా. విజయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ఐన జలుబు, దగ్గు, బిపి, షుగర్, మున్నగు వ్యాధులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీదేవి, జగన్నాథం ప్రవీణ్, డా. కాయితి మేధా రెడ్డి, డా. శేషు, డా. సంజయ్, ఠాగూర్ స్కూల్ హెడ్ మాస్టర్ సాయి కుమార్, నారాయణ రావు, స్టాఫ్ నర్స్ పర్వీన, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మి, మహేంద్ర రెడ్డి, వెంకట్, మక్కెన లక్ష్మి, లలితా, శివ పార్వతి,గడ్డ మీద యాదమ్మ, సిద్దూ, గోపాల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.

# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య

**మంథని**



కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే మెరుగైన విద్య అందుతుందని అధ్యాపకులు అన్నారు. సోమవారం మంథని మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో ప్రవేశం కోసం అధ్యాపకులు విద్యార్థులను కలిసి ప్రవేశాలు పొందాలని సూచించారు. విశాలమైన భవనాలతో పాటు ఉచిత పుస్తకాలు, మెరుగైన సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను వినియోగించుకోవలన్నారు. కార్పొరేట్ కళాశాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి చదువు కొనుక్కునే బదులు స్థానికంగా ఉన్న ప్రభుత్వ సంస్థల్లో చేరితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివితే ఉపకార వేతనాలతో పాటు ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి ఉన్నత చదువులకు పూర్తిస్థాయిలో ఫీ రీఎంబర్స్ మెంట్ సౌకర్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రావుల తిరుమల్, పనకంటి శశాంక్, మ్యాకల శ్రీదేవి, చిన్నయ్య లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలు చంద్రబాబుతో సాధ్యం

**బద్వేలు**



తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు,స్వర్గీయ ఎన్టీఆర్ కలలు కన్నా సంక్షేమరాజ్యం మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని తెదేపా సీనియర్ నాయకుడు,రాష్ట్ర మైనార్టీ ఫైనాల్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా( బిగ్ బాస్) పేర్కొన్నారు ఆదివారం ఉదయం ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్ లోని ఆయన కాంస్య విగ్రహానికి కార్యకర్తలు,నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు..సందర్భంగా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ.... స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలు, ఆలోచనలు చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని,తిరిగితే తెదేపా అధికారం చేపడితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనిఆయన అన్నారు..అధికార వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని,నిత్యవసరల ధరలు,పన్నులతో సామాన్య మానవుడు జీవనం కొనసాగించే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష,పట్టణ మైనార్టీల అధ్యక్షులు, ఎస్‌ఎం భాష,13వ వార్డు కౌన్సిలర్షేక్ హసన్,సీనియర్ నాయకులుసిరాజ్,అలంగిర్,శివానందరెడ్డి,మస్తాన్,సత్తార్ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని ఎమ్మెల్యే

**మంథని**



మంథని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పెంద్రూ సురేష్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను మంథని ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధిలో మహవాది చంద్రమౌళి, కాయిత లలితమ్మ, మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో పడాల రాజేశ్వరి, ఊరగొండ రాజయ్య, తాటి కొండ లక్ష్మి, తాటి కొండ ప్రమీల లు ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటాలకు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శశి భూషణ్ కాచే, సెగ్గెం రాజేష్, పొలు శివ, ముస్కుల సురేందర్ రెడ్డి, పేరవేణ లింగయ్య యాదవ్, అజీమ్ ఖాన్, వేల్పుల పోచం, కుడుధుల వెంకన్న, మంతెన సత్యం బండారి ప్రసాద్, నాంపల్లి సతీష్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చడంలో ఆత్మసంతృప్తి ఉంటుంది

**-అన్నదాన ఆలోచన మహా గొప్పది**

**-సామాజిక సేవలో బాగస్వాములు కావాలే**

**-జిల్లా పరిషత్‌చై ర్మన్ పుట్ట మధూకర్**

**మంథని**



ఆకలి తీర్చడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని,అన్నదానం చేయాలని ఆలోచన రావడం మహ గొప్ప విషయమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.కొమురవెల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణం కోసం ఈ నెల 31న చేపట్టే భూమిపూజ వాల్ పోస్టర్‌ను సోమవారం మంథనిలోని రాజగృహాలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ఎదుటి వారి ఆకలి తీర్చడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందని, తాము అన్నం పెట్టి ఆకలి తీర్చడంలో ముందుంటామని అన్నారు. కొమురవెల్లిలో మున్నురు కాపులు ఐక్యతతో గొప్పగా ఆలోచన చేసి నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణానికి పూనుకోవడం శుభపరిణామమన్నారు. మున్నూరు కాపులంటేనే అన్నం పెట్టేవారని మరోసారి రుజువు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక సేవలోబాగస్వాములు కావాలని, సేవకు తమవంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి మున్నూరు కాపు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్, నీలం రమేష్, కొట్టే రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ “గరీబీ హఠావో” నినాదం మోదీ ప్రభుత్వం అమలు

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలన, విజయాలపై బండి సంజయ్

**హైదరాబాద్ :**

ఇందిరాగాంధీ “గరీబీ హఠావో” నినాదాన్ని మోదీ ప్రభుత్వం అమలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలన, విజయాలపై సోమవారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... టాయిలెట్ల నిర్మాణం, రేషన్, ఇండ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. గతంలో రూపాయి పంపిస్తే లబ్దిదారులకు 15 పైసలే అందేవని..అవినీతి జరుగుతోందని రాజీవ్ గాంధీ స్వయంగా అంగీకరించారని గుర్తుచేశారు. అందుకే డీబీటీ విధానంతో అవినీతికి తావులేకుండా లబ్దిదారుడికి మోదీ ప్రభుత్వం అందజేస్తోందన్నారు. “మహాజన్ సంపర్క్ అభియాన్” పేరుతో దేశ ప్రజలకు వాస్తవాలను తెలియజేసేందుకు ప్రజల్లోకి వెళుతున్నామని ఆయన చెప్పారు.న్నికల వరకే రాజకీయాలు, ఎన్నికల తరువాత అభివృద్ధే మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు. గత పాలనలోని మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత మోదీదే అని చెప్పుకొచ్చారు. గతంలో ఇందిరాగాంధీ హయాంలో “గరీబీ హఠావో” నినాదం మంచిదే అని.. ఆ పథకాన్ని ఎందుకు అమలు చేయలేకపోయారో తెలుసుకుని... మంచి ఉద్దేశంతో టాయిలెట్ల నిర్మాణం, రేషన్ బియ్యం అందజేత సహా పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర పథకాల విషయంలో రూపాయి పేద వాడికి పంపిస్తే.. 15 పైసలే అందుతున్నాయని రాజీవ్ గాంధీ చెప్పారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని డీబీటీ విధానంతో లబ్దిదారుడికి మోదీ నేరుగా ప్రయోజనం చేకూరుస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వివాదం

**నిజామాబాద్**

తెలంగాణ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ వివాదం మరోసారి చెలరేగింది. సోమవారం నాడు ఈసీ సభ్యులు నియమించిన రిజిస్ట్రార్ యాదగిరి రిజిస్ట్రార్ కుర్చీలో కూర్చున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఛాంబర్ కు వచ్చినట్లు యాదగిరి తెలిపారు. అయితే అదే సమయానికి వీసీ నియమంచిన రిజిస్ట్రార్ కనకయ్య ఛాంబర్ కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య వాగ్వాదం రేగింది. మరోవైపు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ రెండు గ్రూపులుగా విడిపోయారు.

# లారీని ఢీకొట్టిన కారు..ఇద్దరికి తీవ్ర గాయాలు

**కోదాడ**

సూర్యాపేట జిల్లా కోదాడ (మం) శ్రీరంగాపురం వద్ద జాతీయ రహదారిపై లారీని కారు వెనక నుండి ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు కు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారుర. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తుండగా సంఘటన జరిగింది.

# క్షుద్రపూజల కలకలం

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం పేరుమండ్ల సంకీస గ్రామంలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. కిన్నెర మధు ఇంటి దగ్గర అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసారు. పసుపు బియ్యం, బొమ్మ, ఎంత్రికలు, సూదులతో క్షుద్ర పూజలు జరిపారు. గతంలో కూడా క్షుద్రపూజలతో పెంపుడు కుక్క చనిపోయిందని కిన్నెర మధు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. క్షుద్ర పూజలతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని బాధిత కుటుంబ సభ్యులు అంటున్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.


# ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ వేడుకలు

**జగిత్యాల**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఆవిర్భావ వేడుకలు సోమవారం జగిత్యాలలో ఘనంగా జరిగాయి. టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ అధ్యక్షతన జరుగగా దరూర్ క్యాంపు కార్యాలయంలో టిపిటిఎఫ్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోగ రమేష్ మాట్లాడుతూ 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఏపిటీఎఫ్ నుంచి టిపిటిఎఫ్ ఏర్పాటు అయ్యిందన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేశామన్నారు. అవసరమైన సమయాల్లో ఉమ్మడి ఉద్యమాలను చేపట్టి చురుకైన పాత్ర పోషించామన్నారు. సామాజిక స్పృహ, చైతన్యం కల్గిన ఏకైక సంఘం టిపిటిఎఫ్ అని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రమేష్ అన్నారు. ఎప్పటికి టిపిటీఎఫ్ వారసత్వాన్ని టిపిటిఎఫ్ కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో బలమైన ఉపాధ్యాయ ఉద్యమాలను నిర్మించవలసిన అవసరం ఉందని రమేష్ అన్నారు. వేసవి సెలవులు ముగియక ముందే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని, బదిలీలు చేయలేని పక్షంలో కనీసం ఆడ్ హాక్ పద్దతిలో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎఫ్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న డిఏలు ఇతర బిల్లులు వెంటనే మంజూరు చేయాలని రమేష్ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోగ రమేష్, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు సూధ రాజేందర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి సత్య ప్రకాష్, కూరగాయల చంద్రశేఖర్, ఎడ్ల గోవర్ధన్, జిల్లా కార్యదర్శులు ఏ లక్ష్మీనరసయ్య,రాచమల్ల మహేష్,అప్పాల గంగయ్య, వేముల సుధాకర్,ఎండి ఫక్రుద్దీన్ వివిధ మండలాల బాధ్యులు చీర్నేని రాజిరెడ్డి, గొల్లపల్లి సత్యనారాయణ, చిలుక రవీందర్,కొత్త రామ్ కుమార్, లావుడ్య రాజయ్య, చిలువేరి కృష్ణ రాజన్, ఎక్కలదేవి రవి, మిట్టపెల్లి రాజశేఖర్, గుగులోతు రాజేష్,అశోక్,సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 150 సీట్లు గెలువబోతున్నాం- రాహుల్‌గాంధీ

**భోపాల్ :**



కర్ణాటకలో బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాంచి జోష్ మీద ఉన్నది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ శివరాజ్‌సింగ్ చౌహాన్ సారథ్యంలోని బీజేపీ సర్కారుకు కర్రుకాల్చి వాత పెట్టాలని చూస్తోంది. ఈ క్రమంలో ఇవాళ మధ్యాహ్నం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. మధ్యప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని చెప్పారు. ఇవాళ మధ్యప్రదేశ్‌లో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన రాహుల్‌గాంధీ.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 224 స్థానాలకుగాను తమ పార్టీ 136 స్థానాలు గెలిచిందని, ఇప్పుడు ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అవే ఫలితాలు పునరావృతమవుతాయని రాహుల్ ధీమా వ్యక్తంచేశారు. మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీ 150 స్థానాల్లో విజయం సాధిస్తుందని చెప్పారు.

# 'బ్రో' నుంచి పవన్ కళ్యాణ్-సాయి ధరమ్ తేజ్ ద్వయం పోస్టర్ విడుదల



మేనమామ-మేనల్లుడు ద్వయం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ మొదటిసారి కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీ స్టూడియోస్ తో కలిసి టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పి. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. అభిమానులతో పాటు ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పవన్ కళ్యాణ్ ఫస్ట్ లుక్, సాయి ధరమ్ తేజ్ ఫస్ట్ లుక్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ ద్వయం కలిసున్న పోస్టర్ ని విడుదల చేసింది చిత్ర బృందం.

'బ్రో ద్వయం' పేరుతో పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసున్న పోస్టర్ ను మే 29న ఉదయం 10:08 గంటలకు విడుదల చేశారు. బైక్ మీద ఒక కాలు పెట్టి పవన్ కళ్యాణ్ నిల్చొని ఉండగా, ఆయన మోకాలిపై చేతులు ఉంచి సాయి ధరమ్ తేజ్ నిల్చొని ఉన్నారు. సాయి ధరమ్ తేజ్ చేతులపై పవన్ కళ్యాణ్ చేయి ఉండటం చూస్తుంటే నేనున్నాను అని భరోసా ఇస్తున్నట్లుగా ఉంది. పవన్ కళ్యాణ్ కంటిచూపుతోనే దేన్నైనా శాసించగలరనే అంతలా శక్తివంతంగా కనిపిస్తుండగా, సాయి ధరమ్ తేజ్ ముఖంలో మాత్రం సున్నితత్వం ఉట్టిపడుతోంది. మొత్తానికి మామ-అల్లుడు ద్వయం పోస్టర్, సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంది.

మే 18న 'బ్రో' టైటిల్ ని ప్రకటిస్తూ పవన్ కళ్యాణ్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ను విడుదల చేయగా అద్భుతమైన స్పందన లభించింది. "కాలః త్రిగుణ సంశ్లేశం.. కాలః గమన సంకాశం.. కాలః వర్జయేత్ చారణం.. కాలః జన్మనాజాయతే జయం స్వయం శ్రియం ద్వయం.. బ్రో బ్రోదిన జన్మలేషం.. బ్రో బ్రోవగ ధర్మశేషం.. బ్రో బ్రోచిన కర్మహాసం.. బ్రో బ్రోదర చిద్విలాసం" అనే శ్లోకంతో పవన్ కళ్యాణ్ పాత్రను పరిచయం చేసిన తీరు కట్టిపడేసింది. ఇక మే 23న, ఈ చిత్రంలో సాయి ధరమ్ తేజ్ పోషిస్తున్న మార్క్ అలియాస్ మార్కండేయులు పాత్రను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ కి కూడా విశేష స్పందన లభించింది. "బ్రోదిన జన్మలేషం.. బ్రోవగ ధర్మశేషం.. బ్రోచిన కర్మహాసం.. బ్రోదర చిద్విలాసం" అనే శ్లోకంతో శాంతికి చిహ్నంలా తెల్ల దుస్తుల్లో ఆయన పాత్రను పరిచయం చేయడం అమితంగా ఆకట్టుకుంది. తాజాగా విడుదల చేసిన 'బ్రో ద్వయం' పోస్టర్ ఆ రెండు పోస్టర్లను మించేలా ఉంది.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు సినీ పరిశ్రమలో బ్లాక్ బస్టర్ నిర్మాణ సంస్థగా దూసుకుపోతోంది. 'కార్తికేయ-2', 'ధమాకా' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఈ సంస్థ.. ప్రస్తుతం పలు చిత్రాలను నిర్మిస్తోంది. అందులో 'బ్రో' వంటి భారీ చిత్రాలు కూడా ఉన్నాయి. పవన్ కళ్యాణ్ తో మొదటిసారి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ చేతులు కలపడం, పైగా ఇందులో పవన్ కళ్యాణ్-సాయి ధరమ్ తేజ్ కలిసి నటిస్తుండటంతో ప్రకటనతోనే సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటాయి. ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్మాణ సంస్థ ఎక్కడా వెనకాడకుండా భారీస్థాయిలో నిర్మిస్తోంది. ఈ సినిమా చాలాకాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడమే కాకుండా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ స్థాయిని మరింత పెంచే చిత్రమవుతుందని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు.

'బ్రో' సినిమా 2023, జులై 28న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల విడుదల కానుంది. ప్రస్తుతం చిత్ర నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. మరికొద్ది రోజుల్లోనే చిత్రీకరణ పూర్తి కానుంది. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతోంది. చిత్ర నిర్మాణ కార్యక్రమాలన్నీ త్వరగా పూర్తి చేసి.. ప్రేక్షకులను కొత్త అనుభూతిని పంచే అద్భుతమైన చిత్రాన్ని అందించాలని చిత్ర బృందం ఎంతో ఉత్సాహంగా ఉంది. ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ గా ఏ.ఎస్. ప్రకాష్, సినిమాటోగ్రాఫర్ గా సుజిత్ వాసుదేవ్, ఎడిటర్ గా నవీన్ నూలి వ్యవహరిస్తున్నారు. తారాగణం: పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్, కేతిక శర్మ, ప్రియ ప్రకాష్ , సముద్ర ఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా,తనికెళ్ళ భరణి, వెన్నెల కిషోర్, సుబ్బరాజు, పృథ్వీరాజ్, నర్రాశ్రీను, యువలక్ష్మి , దేవిక, అలీ రెజా, సూర్య శ్రీనివాస్

# ఆదిపురుష్' నుంచి 'రామ్ సీతా రామ్'



ఇండియాస్ మోస్ట్ అవెటెడ్ మూవీ ఆదిపురుష్ నుంచి అద్భుతమైన పాట విడుదలైంది. రాఘవ్, జానకిల మంత్రముగ్ధులను చేసే కథతో మనల్ని ఆదిపురుష్ ఆకర్షించబోతోంది. సీతారాములుగా ప్రభాస్, కృతి సనన్ ద్వయం మెస్మరైజింగ్ గా పోషించారు. ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలున్న ఈ చిత్రం నుంచి రాఘవ్, జానకిల ప్రేమలోని గాఢతను తెలియజేసేలా సాగే మెలోడియస్ జర్నీ 'రామ్ సీతా రామ్' పాట పూర్తి ట్రాక్ ను విడుదల చేసింది మూవీ టీమ్.సచేత్-పరంపర స్వరపరచిన ఈ గీతం మధురమైన స్వరాలతో నెమ్మదిగా సాగుతూ హృదయాలను తాకేలా ఉంది.రామ జోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం.. సీతారాముల మధ్య పంచుకున్న లోతైన అనుబంధాన్ని స్పష్టంగా చిత్రీకరిస్తుంది. పాట ప్రారంభం లోనే, ఇది సీతారాముల జీవితంలో వారి బంధం ప్రాముఖ్యతను ప్రదర్శిస్తుంది. నిజమైన ప్రేమ యొక్క శాశ్వతమైన శక్తిని, మానవ భావోద్వేగాల యొక్క శాశ్వతమైన లోతును ఈ పాట గుర్తుచేస్తుంది.

మంత్రముగ్ధులను చేసే సంగీతం మరియు మనోహరమైన గాత్రాలకు అతీతంగా, శ్రావ్యమైన ట్రాక్ ప్రభు శ్రీరామ్ మరియు సీతమ్మ గుణగణాలను వర్ణిస్తూ, వారి ధర్మాన్ని, కరుణ మరియు దైవిక దయను హైలైట్ చేస్తూ, మంత్రముగ్ధులను చేసే ఆదిపురుష్ ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకువెళుతుంది. 2023లో మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఉన్న ఈ చిత్రం జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.ప్రభాస్, కృతిసనన్, సైఫ్ అలీఖాన్, సన్నీ సింగ్, దేవదత్త నాగే, వత్సల్ సేన్, సోనాల్ చౌహాన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఆదిపురుష్ జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950